


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :20 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ బుధవారం- 22 -అక్టోంబర్- 2025

## పోలీసులకు
# పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం

- తప్పు చేసిన వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి
- మంగళగిరిలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం
- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం చంద్రబాబు
- పోలీసుల నుంచి గౌరవ వందనం సీఎం చంద్రబాబు స్వీకరించారు
- గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు
- సాంకేతికతను ఉపయోగించి గంజాయి, ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని సీఎం చంద్రబాబు తెలిపారు



పోలీస్‌ల త్యాగాలు, బలిదానాల స్ఫూర్తితో కొనసాగుతున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత ఏడాదిలో దేశ వ్యాప్తంగా 192 మంది పోలీసులు అమరులు అయ్యారని అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీఎం మాట్లాడారు.

**పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం - వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి**

పోలీస్ శాఖకి సమాజంలో ఎప్పుడూ గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని సీఎం అన్నారు. ఏపీలో - మిగతా 2 లో

## పోలీసుల త్యాగాలు
# తరతరాలకు స్ఫూర్తి

- విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన వీరులకు వందనం
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- పోలీసు అమరవీరులకు డిప్యూటీ సీఎం పవన్ నివాళి
- సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న పోలీసు సిబ్బందికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు
- శాంతిభద్రతల కోసం పోలీసుల సేవలు అమోఘమని ప్రశంస



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు."విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన వీర పోలీసు సైనికులకు హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను" అని పవన్ పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న పోలీసు సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. పోలీసుల సేవలు, వారి త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయని

- మిగతా 2 లో

## పోలీసుల వల్లే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు



2 లో

- హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత
- పోలీసు అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న అనిత
- పోలీసు శాఖలో 6,100 ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టామని వెల్లడి
- మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని వ్యాఖ్య

## రియాజ్ ఎన్‌కౌంటర్‌ను సుమోటోగా స్వీకరించిన మానవ హక్కుల కమిషన్



2 లో

- డీజీపీకి నోటీసులు
- నివేదికను సమర్పించాలని డీజీపీకి కీలక ఆదేశాలు
- నవంబర్ 24వ తేదీ లోగా నివేదిక అందించాలని డీజీపీకీ ఆదేశం
- ఆత్మరక్షణ కోసం జరిపిన కాల్పుల్లో రియాజ్ చనిపోయినట్లు ప్రకటించిన డీజీపీ

## వచ్చే ఏడాది మార్చి నాటికి
# మావోయిజం పూర్తిగా అంతం

- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- మావోయిజానికి 2026 మార్చి డెడ్‌లైన్ అన్న రక్షణ మంత్రి
- మావోయిజంపై పోరులో భద్రతా దళాలది కీలక పాత్ర అన్న రాజ్‌నాథ్
- ఒకప్పటి రెడ్ కారిడార్లు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా మారాయని వ్యాఖ్య
- ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి వస్తున్న నక్సలైట్లు
- పోలీసు సంస్మరణ దినోత్సవంలో అమరవీరులకు నివాళులు



దేశంలో మావోయిజంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయని రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడించారు. మావోయిజం ప్రభావిత జిల్లాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందని, మిగిలిన కొన్ని ప్రాంతాలను కూడా వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిస్థాయిలో మావోయిస్టు రహితంగా - మిగతా 2 లో

## శ్రీవారికి వెల్లువెత్తిన విరాళాలు
# 11 నెలల్లోనే రూ. 918 కోట్లు!



- టీటీడీ ట్రస్టులకు రికార్డు స్థాయిలో విరాళాలు
- 11 నెలల్లోనే రూ. 918.6 కోట్ల భారీ కానుకలు
- అన్నప్రసాదం ట్రస్టుకే అత్యధికంగా రూ. 338 కోట్లు
- ఆన్‌లైన్ ద్వారానే అధికంగా రూ. 579 కోట్ల విరాళాలు
- కూటమి ప్రభుత్వం వచ్చాక పెరుగుతున్న దాతల సంఖ్య

తిరుమల శ్రీవారి భక్తులు తమ దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే వివిధ ట్రస్టులకు గత 11 నెలల కాలంలో రికార్డు స్థాయిలో విరాళాలు వెల్లువెత్తాయి. 2024 నవంబర్ 1 నుంచి 2025 అక్టోబర్ 16వ తేదీ వరకు ఏకంగా రూ. 918.6 కోట్లు విరాళాలుగా అందినట్లు టీటీడీ - మిగతా 2 లో


## జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే పెద్దమ్మ గుడి కట్టిస్తాం

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హామీ
- కాంగ్రెస్ సర్కారు కూల్చిన పెద్దమ్మ గుడిని తిరిగి నిర్మిస్తామన్న బండి సంజయ్
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు అయ్యాయని ఆరోపణ
- ఒకరిపై కోపంతో మరొకరికి ఓటు వేస్తే మళ్లీ మోసపోతారని హెచ్చరిక



2 లో

## ముగిసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ గడువు



2 లో

- 150కి పైగా నామినేషన్లు
- మధ్యాహ్నం 3 గంటల వరకు ముగిసిన నామినేషన్ గడువు
- గేటు లోపల ఉన్న వారికి నామినేషన్ వేయడానికి అవకాశం
- బరిలో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రులు, రీజనల్ రింగ్ రోడ్డు బాధిత రైతులు

## పోలీసులు
# నైతిక విలువలు పాటించాలి

- పోలీసు అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన సీఎం రేవంత్‌రెడ్డి
- గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమం
- అమరులైన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా
- విధి నిర్వహణలో పోలీసుల త్యాగాలు మరువలేనివని కొనియాడిన సీఎం
- సైబర్, డ్రగ్స్ నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసులది అగ్రస్థానమని కితాబు
- తమ హయాంలో 16 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి
- మిగతా మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవాలి



పోలీసు అంటే సమాజానికి నమ్మకం, భరోసా అని, శాంతిభద్రతలు కాపాడటంలో ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మన కోసం రక్తం అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని, విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసులకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని సీఎం అన్నారు. హైదరాబాద్‌లోని గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. 1959 అక్టోబరు 21న భారత్?, చైనా సరిహద్దుల్లో 10 మంది జవాన్లు వీరమరణం పొందారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అప్పటి నుంచి ఏటా పోలీసు అమరవీరులను స్మరించుకుం టున్నామని తెలిపారు. రాష్ట్రంలో - మిగతా 2 లో

# పాలస్తీనాకు ప్రపంచం ఆసరా



'అమెరికా సొమ్ముతో, బ్రిటన్ ఆయుధాలతో ఉగ్రవాదాన్ని ఆసరా చేసుకుని యూదులు పాలస్తీనా దేశంలోకి చొరబడి అక్కడ దేశాన్ని నిర్మించుకుంటామనటం ఏం న్యాయం? నాజీల చేతుల్లో అనుభవించిన దుర్దశ వారికి శాంతి పాఠాలు నేర్పితే సర్వులూ సంతోషించేవారు' %–%ఇజ్రాయెల్ ఆవిర్భావానికి అగ్రరాజ్యాలు బాటలుపరుస్తున్నప్పుడూ, యూదు ఉగ్రవాదులు మానవబాంబులుగా మారి విధ్వంసం సృష్టిస్తున్నప్పుడూ మహాత్ముడు తన 'హరిజన్' పత్రికలో రాసిన వ్యాసంలోని వాక్యాలివి. ఏడున్నర దశాబ్దాలుగా పాలస్తీనాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న విధ్వంసం, జనహననం మరిన్ని దేశాల కళ్లు తెరిపించాయి.పాలస్తీనాను ప్రపంచపటం నుంచి తుడిచిపెట్టడానికి ఉవ్విళ్లూరుతూ గాజా స్ట్రిప్‌లో అమా నుష హత్యాకాండకు పాల్పడుతున్న ఇజ్రాయెల్‌కు చెంపపెట్టులా పాలస్తీనాను లాంఛనంగా గుర్తిస్తున్నట్టు పది దేశాలు ప్రకటించాయి. బ్రిటన్, కెనడా, పోర్చుగల్, ఆస్ట్రేలియాలు ఆదివారం... ఫ్రాన్స్, మరో అయిదు దేశాలు ఆ మరునాడూ ఈ గుర్తింపు ప్రకటన చేశాయి. ఇప్పటికే భారత్ సహా 147 దేశాలు పాలస్తీనాను గుర్తించాయి. దీంతో ఐక్యరాజ్యసమితిలోని 193 దేశాల్లో 80 శాతం పాలస్తీనాను గుర్తించినట్టయింది.రెండు దేశాల ఉనికిని గుర్తిస్తూ, పాలస్తీనా సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని కోరుకుంటూ సమితి నిర్వహించిన ఉన్నత స్థాయి అంతర్జాతీయ సదస్సులో 33 దేశాల ప్రతినిధులు ప్రసంగించారు. ఇప్పటికే 65,300 మంది పౌరులను హతమార్చి, గాజాను మరు భూమిగా మారుస్తున్న ఇజ్రాయెల్ ఆగడాలను ఖండించిన ఈ నిండు సభకు గైర్హాజరు కావటంద్వారా అమెరికా తన నైజాన్ని చాటుకోగా, ఇజ్రాయెల్‌కు మొహం చెల్లలేదు.పాలస్తీనాను గుర్తించటమంటే ఉగ్రవాద సంస్థ హమాస్‌కు బహుమతి ఇచ్చినట్టేనన్న ఇజ్రాయెల్, అమెరికాల తర్కం అర్థరహితమైనది. శాంతియుతంగా పాలస్తీనా కోసం పోరాడుతున్న పాలస్తీనా లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఓ)ను బలహీనపరచటానికి 1987లో హమాస్ ఆవిర్భావానికి లోపాయకారీగా మద్దతునిచ్చింది ఇజ్రాయెలే! దాని కనుసన్న ల్లోనే జనంలో పలుకుబడి పెంచుకుని, మరో సంస్థ ఫతాపై పైచేయి సాధించి, చివరకు 2007లో గాజాలో పాలనా బాధ్యతలు చేపట్టిన హమాస్ ఉగ్రవాద విధానాలను మెజారిటీ ప్రజలు మొదటి నుంచీ వ్యతిరేకించారు.ఎంతో పకడ్బందీగా ఉండే ఇజ్రాయెల్ భద్రతా వ్యవస్థ కన్నుగప్పి 2023 అక్టోబర్ 7న 1,200 మంది పౌరులను కాల్చిచంపి, 240 మందిని అపహరించటం వెనక కూడా 'ఏదో జరిగిందన్న' అనుమానాలు అనేక మందిలో ఉన్నాయి. ఆ సంగతలా ఉంచి హమాస్ దాడిని ఆసరా చేసుకుని సాధారణ ప్రజానీకంపై బాంబుల వర్షం కురిపించి వేలాదిమందిని హతమార్చటం, ఆహార పదార్థాలూ, నీళ్లు అందకుండా చేసి ఆకలిమంటల్లో ఆహుతి చేయటం ఏ విధంగా సమర్థనీయం? ఇజ్రాయెల్ ఆగడాలను ప్రశ్నించినప్పుడల్లా అక్టోబర్ 7 ఘటన మాటేమిటని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమాయకంగా అడుగుతున్నారు. ఆయనకు ముందున్న జో బైడెన్ ఇదే తర్కంతో ఇజ్రాయెల్ దుర్మార్గాలకు మద్దతునిచ్చారు. అమెరికాలో ఉన్న యూదు ఓటుబ్యాంకుకు ఆశపడి అక్కడి పాలకులు ఇజ్రాయెల్ సాగిస్తున్న ఆగడాలకు డబ్బూ, ఆయుధాలూ సమకూరుస్తున్నారు. ఈ క్రమంలో ప్రపంచంలో అమెరికా ఏకాకి అవుతున్నదని మరుస్తున్నారు.అంతర్జాతీయ న్యాయస్థానంలో న్యాయమూర్తిగా పని చేసి మానవ హక్కుల కోసం, ముఖ్యంగా మహిళల, పిల్లల హక్కుల కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తున్న నవీ పిళ్లై ఐక్యరాజ్యసమితి విచారణ కమిషన్ అధ్యక్షురాలిగా ఇటీవల సమర్పించిన నివేదికలోని వివరాలు దిగ్భ్రాంతి గొలుపుతాయి. ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్, ప్రధాని నెతన్యాహూ, మాజీ రక్షణమంత్రి యోవ్ గాలెంట్, ఇజ్రాయెల్ సైన్యం నరమేధం అనదగ్గ చర్యలకు పాల్పడ్డారని ఈ కమిషన్ నిర్ధారించింది.దీని ఆధారంగా అంతర్జాతీయ న్యాయస్థానం నరమేధం జరిగిందని ప్రకటించాల్సి ఉంది. వచ్చే నెలలో 80వ వార్షికోత్సవం జరుపుకోబోతున్న ఐక్యరాజ్యసమితి నిస్సహాయంగా మిగిలిపోవటం ప్రపంచానికి పొంచివున్న పెనుముప్పును తెలియజెబుతోంది. దౌత్యపరంగా ప్రపంచ దేశాలన్నీ తీసుకొస్తున్న ఒత్తిళు ఫలించి కనీసం ఈ దశలోనైనా ఇజ్రాయెల్ దుర్మార్గాలు నివారించలేకపోతే భవిష్యత్తరాలు క్షమించవు.

# పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం



**మొదటిపేజీ తరువాయి** – ఆరుగురు పోలీస్ సిబ్బంది రోడ్డు ప్రమాదంలో మరణించారని తెలిపారు. శాంతి భద్రతల పట్ల కఠినంగా ఉంటానని లేకుంటే పెట్టుబడులు రావని సీఎం స్పష్టం చేశారు. ఏలూరులో వికలాంగుల వాహనం అపహరించిన దొంగని పట్టుకోవడం, చెప్పులు లేని పిల్లలకి చెప్పులు కొనిపెట్టిన పెనమలూరు పోలీస్ వెంకటరత్నం తదితరులు పోలీసుల్లో మానవత్వాన్ని చాటారని కొనియాడారు. సాంకేతికతను ఉపయోగించి గంజాయి, ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. విజిబుల్ పోలీస్ ఇన్విజిబుల్ పోలీసింగ్ ఉండాలని సీఎం అన్నారు.

**నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి :** క్రిమినల్స్ సైబర్ టెక్నాలజీలో అప్డేట్ అవుతున్నారని వారి కంటే పోలీసులు ముందుండకపోతే నేరాలను కట్టడి చేయలేమని సీఎం వ్యాఖ్యానిచారు. గూగుల్ పెట్టుబడులు రాష్ట్రంపై నమ్మకంతోనే విశాఖకు వచ్చాయని తెలిపారు. శాంతి భద్రతలపై నమ్మకంతో పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. సమాజంలో అశాంతి సృష్టించడానికి రాజకీయ ముసుగులో కొత్త నేరాలు చేస్తున్నారని చెప్పారు. రాజకీయ కుట్ర, ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని అలానే కుల మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సోషల్ మీడియా పెద్ద ఛాలెంజ్‌గా మారిందన్న సీఎం వ్యక్తిగత హననానికి పాల్పడుతున్నారని వివరించారు.పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని ఇకపై నేరస్థులపై కఠినంగా ఉండాలని సీఎం అన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడవద్దని తెలిపారు. పోలీసులు ప్రభుత్వానికి ప్రజలకి అండగా ఉండాలని, అలానే ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని తెలిపారు. పోలీసులకు భీమా కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని ఇంక హోమ్‌గార్డ్‌లకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తామన్నారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిందని దానిని పునర్నిర్మాణం చేస్తున్నామని సీఎం వెల్లడించారు. పోలీసులకు డీఏతోపాటు సరెండర్ లీవులు ఇస్తున్నామని అలానే 6100 మంది కానిస్టేబుల్ నియమించామని అన్నారు. నేరాలు చేయాలంటే నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలని సీఎం చంద్రబాబు అన్నారు.

**మహిళలు రక్షణకి ప్రాధాన్యత :** మహిళా సాధికారత, రక్షణకి సీఎం చంద్రబాబు ప్రాధాన్యత ఇచ్చారని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అందుకోసం శక్తి యాప్?ను తీసుకొచ్చామని అన్నారు. అలానే గంజాయి రహిత రాష్ట్రం కోసం ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. ఈగల్ టీమ్ సమర్థవంతంగా పని చేస్తుందని తెలిపారు. ఆపరేషన్ సేఫ్ పేరిట విద్యార్థుల్లో అవగాహన పెంచే చర్యలు చేపట్టామని ఇంక సైబర్ స్టేషన్‌లు ఏర్పాటు, సీసీ కెమెరాలు, డ్రోన్‌లు ఏర్పాటు చేశామన్నారు. అమరులకు సీఎం, అనిత, డీజీపీ, సీఎస్ నివాళులు అర్పించారు.

# పోలీసులు నైతిక విలువలు పాటించాలి




**మొదటిపేజీ తరువాయి** – ఈ ఏడాది ఆరుగురు పోలీసులు వీరమరణం పొందారని వెల్లడించారు. అమరులైన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు.


**మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానం :** పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో ప్రత్యేక బృందం నియమించామన్న ఆయన, సైబర్, డిజిటల్, మార్ఫింగ్, డ్రగ్స్‌లో కొత్త తరహా నేరాలు జరుగుతున్నాయని చెప్పారు. టెక్నాలజీ రూపంలో వచ్చే నేరాలకు దాంతోనే సమాధానం చెబుతున్నామని స్పష్టం చేశారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాల నియంత్రణలో దేశంలోనే మన రాష్ట్రం ముందుందని వివరించారు. ఈ క్రమంలోనే ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసులకు లొంగిపోయారని, జన జీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులను కోరుతున్నానన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు."అనేక విభాగాలకు మహిళా ఐపీఎస్?లు సారథ్యం వహిస్తున్నారు. పోలీసు డ్యూటీ అంటే కత్తి మీద సాము లాంటిది. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితం త్యాగం చేస్తున్నారు. పోలీసు సంక్షేమం కోసం మా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. రాజకీయ జోక్యం, ఒత్తిడి లేకుండా పని చేయాలని కోరాం. మా ప్రభుత్వం 16 వేల మంది కానిస్టేబుల్?, ఎస్ఐ పోస్టులు భర్తీ చేసింది. పోలీసులకు ఏదైనా జరిగితే దేశంలోనే అత్యధిక పరిహారం ఇస్తున్నాం. పోలీసు పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేశాం. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకత, నైతిక విలువలు పాటించాలి. ఇలాగే పని చేస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుతున్నాను. శరవేగంగా అభివృద్ధి చెందే మన రాష్ట్రంలో శాంతిభద్రతలు చాలా కీలకం. సోషల్ మీడియా యుగంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి. సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా పోలీసులు చూడాలి."

# పోలీసుల వల్లే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు



**మొదటిపేజీ తరువాయి** – పోలీసు శాఖను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 6,100 పోలీసు ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టామని ఆమె స్పష్టం చేశారు. ఈరోజు మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్‌లో నిర్వహించిన 'పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం' కార్యక్రమంలో ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారంటే అందుకు పోలీసుల త్యాగాలే కారణమని కొనియాడారు. విధి నిర్వహణలో వారికి అండగా నిలుస్తున్న కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతలు అత్యంత కీలకమని, నేరాల నియంత్రణలో ఏపీ పోలీసులు దేశంలోనే ముందున్నారని ప్రశంసించారు. ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుంటూ ముందుకు సాగుతున్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అనిత ఉద్ఘాటించారు. గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేకంగా 'ఈగల్ టీం'ను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించామని చెప్పారు. నిఘాను మరింత పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె వివరించారు.

# వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజం పూర్తిగా అంతం



**మొదటిపేజీ తరువాయి** – మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. "ఈ సమస్య జాడలు కూడా లేకుండా పోతాయని దేశం మొత్తం నమ్మకంతో ఉంది" అని ఆయన అన్నారు.ఒకప్పుడు ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో మావోయిజం పెను సమస్యగా ఉండేదని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ఒకప్పుడు నక్సలైట్ల హింసతో వణికిపోయిన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని వివరించారు. "గతంలో రెడ్ కారిడార్లుగా పేరుపొ ందిన ప్రాంతాలు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా రూపాంతరం చెందుతు న్నాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద జరిగిన పోలీసు సంస్మరణ దినోత్సవంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. 1959లో లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైనికుల దాడిలో ప్రాణాలు అర్పించిన 10 మంది పోలీసుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిజాన్ని అంతం చేయడ ంలో పోలీస్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, స్థానిక యంత్రాంగం సమన్వ యంతో పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమని కొనియాడారు. వారి అవిశ్రాంత కృషి వల్లే ఈ సమస్య చరిత్రగా మిగిలిపోతోందని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో పోలీసు బలగాల ఆధునికీ కరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజ్‌నాథ్ తెలిపారు. వారికి అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్లు, నిఘా వ్యవస్థలు, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల వంటి సాంకేతికతను అందిస్తున్నామని చెప్పారు. బలమైన పోలీసు వ్యవస్థతోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

# పోలీసుల త్యాగాలు తరతరాలకు స్ఫూర్తి

**మొదటిపేజీ తరువాయి** – కొనియాడారు.ప్రజా భద్రత, శాంతి పరిరక్షణ విషయంలో పోలీసులు అలుపెరగకుండా పనిచేస్తున్నారని పవన్ ప్రశంసించారు. నేరాల రేటును తగ్గించేందుకు పోలీసులు అనుసరిస్తున్న వ్యూహాలు, ప్రణాళికలు అభినందనీయమని ఆయన అన్నారు. విధి పట్ల అంకితభావంతో పనిచేసే పోలీసుల త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# ముగిసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ గడువు

**మొదటిపేజీ తరువాయి** – జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికకు నామినేషన్ల గడువు నేటితో ముగిసింది. ఈ నియోజకవర్గం నుంచి మొత్తం 150కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ దాఖలు చేయడానికి మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉండగా, ఆ సమయానికి గేటు లోపల ఉన్నవారికి నామినేషన్ దాఖలు చేయడానికి అవకాశం కల్పించారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు.ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రులు, రీజినల్ రింగ్ రోడ్డు బాధిత రైతులు, ఓయూ, నిరుద్యోగ సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. రేపటి నుంచి నామినేషన్లను పరిశీలించనున్నారు. అక్టోబర్ 24 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంది. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, 14న ఫలితాలు వెల్లడికానున్నాయి.

# శ్రీవారికి వెల్లువెత్తిన విరాళాలు

# 11 నెలల్లోనే రూ. 918 కోట్లు!



**మొదటిపేజీ తరువాయి** – వర్గాలు వెల్లడించాయి. ఈ విరాళాల్లో సింహభాగం శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకే దక్కింది. ఈ ఒక్క ట్రస్టుకే అత్యధికంగా రూ. 338.8 కోట్లు అందడం విశేషం. ఆ తర్వాతి స్థానాల్లో శ్రీవాణి ట్రస్టుకు రూ. 252.83 కోట్లు, శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీమ్‌కు రూ. 97.97 కోట్లు, ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ. 66.53 కోట్లు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు రూ. 56.77 కోట్ల చొప్పున భక్తులు కానుకలు సమర్పించారు.ఆసక్తికరంగా భక్తులు నేరుగా విరాళాలు అందించడం కన్నా ఆన్‌లైన్ ద్వారానే ఎక్కువగా తమ విరాళాలను అందిస్తున్నారు. మొత్తం విరాళాల్లో ఆన్‌లైన్ ద్వారా రూ. 579.38 కోట్లు రాగా, ఆఫ్‌లైన్ ద్వారా రూ. 339.20 కోట్లు అందాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీటీడీకి విరాళాలు అందించే దాతల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో దాతలకు గౌరవం, సదుపాయాలు కల్పించాలని, వారి విషయంలో ఎలాంటి లోటుపాట్లు రాకూడదని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధికారులను ఆదేశించారు. కేవలం నగదు రూపంలోనే కాకుండా, పలు నిర్మాణాలు, యంత్రాల కొనుగోలు, సాంకేతిక అభివృద్ధికి కూడా దాతలు తమ సహకారాన్ని అందిస్తున్నారని, రానున్న రోజుల్లో విరాళాలు మరింత పెరిగే అవకాశం ఉందని టీటీడీ వర్గాలు భావిస్తున్నాయి.

# జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే పెద్దమ్మ గుడి కట్టిస్తాం



**మొదటిపేజీ తరువాయి** – జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం రాజకీయ వేడిని మరింత పెంచుతోంది. బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన పెద్దమ్మ గుడిని... జూబ్లీహిల్స్‌లో బీజేపీని గెలిపిస్తే పునర్నిర్మిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ప్రకటన చేశారు. బీజేపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఆయన, ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ అంటే కేవలం అద్దాల మేడలు కాదని, ఇక్కడ ఎన్నో బస్తీలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఈ బస్తీల అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. "గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై కోపంతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేశారు. ఇప్పుడు కాంగ్రెస్‌పై కోపంతో మళ్లీ బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మరోసారి మోసపోతారు. బీజేపీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యం" అని బండి సంజయ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని బండి సంజయ్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. ఇదే సమయంలో ఎంఐఎం పార్టీని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. "జూబ్లీహిల్స్‌లో పోటీ చేసే దమ్ము ఎంఐఎంకు లేదా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఆసక్తిని రేపుతోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇది కీలకం కావడంతో ప్రధాన పార్టీలన్నీ ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఇవాల్టితో నామినేషన్ల స్వీకరణ గడువు ముగియనుండగా, రేపటి నుంచి నామినేషన్ పత్రాల పరిశీలన జరగనుంది. ఉపసంహరణకు ఈ నెల 24 వరకు గడువు ఉంది.

# రియాజ్ ఎన్‌కౌంటర్‌ను సుమోటోగా స్వీకరించిన మానవ హక్కుల కమిషన్




**మొదటిపేజీ తరువాయి** – నిజామాబాద్ కానిస్టేబుల్ హత్య కేసులో నిందితుడు రియాజ్ ఎన్‌కౌంటర్‌ను తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్‌ఆర్‌సీ) సుమోటోగా స్వీకరించింది. ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించి నివేదికను సమర్పించాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. నిజామాబాద్‌లో జరిగిన సంఘటన గురించి వార్తాపత్రికల్లో వచ్చిన కథనాలను మానవ హక్కుల కమిషన్ పరిగణనలోకి తీసుకుంది.నిందితుడు రియాజ్ సాయుధ రిజర్వ్ కానిస్టేబుల్ సర్వీస్ ఆయుధాన్ని లాక్కుని పారిపోవడానికి ప్రయత్నించాడని, ఆ తర్వాత పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారని, ఫలితంగా అతను మరణించాడని పోలీసులు చెబుతున్నారు. ఆత్మరక్షణ కోసం జరిగిన కాల్పుల్లో నిందితుడు రియాజ్ మృతి చెందినట్లు డీజీపీ కూడా ప్రకటించారు.రియాజ్ ఎన్‌కౌంటర్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద జీవించే హక్కుకు సంబంధించిన ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని ఈ సందర్భంగా మానవ హక్కుల కమిషన్ పేర్కొంది. నవంబర్ 24వ తేదీ లోగా ఈ సంఘటనకు దారి తీసిన పరిస్థితులను, కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం నివేదికను అందజేయాలని డీజీపీని ఆదేశించింది.అక్టోబర్ 17న నిజామాబాద్ సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను రౌడీషీటర్ రియాజ్ పొడిచి చంపాడు. పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న రియాజ్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకు వెళుతుండగా రియాజ్ కత్తితో దాడి చేశాడు. కానిస్టేబుల్ ప్రమోద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ క్రమంలో రియాజ్‌ను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. గాయపడిన రియాజ్‌ను పోలీసులు నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఓ కానిస్టేబుల్ నుంచి గన్ లాక్కుని పారిపోయే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో పోలీసులు ఆత్మరక్షణ కోసం జరిపిన కాల్పుల్లో రియాజ్ మరణించాడు.

# సంపాదకీయం

**సాహిత్య సంస్కృతిని బలపరిచేందుకు ఛాయ లిటరేచర్ ఫెస్టివల్**

వేర్వేరు పాయల గుండా పయనిస్తున్న తెలుగు సాహితీ సమాజాన్ని ఒక గొడుగు కిందకు చేర్చే ప్రయత్నంగా, తెలుగులో మొట్టమొదటి లిటరేచర్ ఫెస్టివల్‌ను 'ఛాయ' సంస్థ నిర్వహించ తలపెట్టింది. రచయితలు, పాఠకులు, అనువాదకులు, విమర్శకులు, ప్రచురణకర్తల మధ్య అర్థవంతమైన సంభాషణల కోసం జరుగుతున్న ఈ సాహిత్యోత్సవం అక్టోబర్ 25న హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో జరుగుతుంది. ఈ సందర్భంగా ఈ లిటరేచర్ ఫెస్టివల్‌కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న కె. శ్రీనివాస్ తో జరిపిన సంభాషణ ఇది. తెలుగు సాహిత్యరంగం అనేక పాయలలో, తలాలలో విస్తరించి ఉంది కానీ, తరచుగా వాటి మధ్య సంభాషణ జరగడం లేదు. జనరేషన్ల మధ్య కూడా చాలా ఎడం ఏర్పడింది. దక్షిణాది భాషా సాహిత్య సమాజాలతో పరిచయం కానీ, ఆదాన ప్రదానాలు కానీ అతితక్కువ ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని ఇతర భాషా సాహిత్యాలతో కూడా పరాయితనం కనిపిస్తోంది. ఈ దూరాలను తగ్గించే ప్రయత్నమే ఈ సాహిత్యోత్సవం ముఖ్యోద్దేశం. రచయితల మధ్యనే కాదు, ప్రచురణకర్తల మధ్య సమన్వయం ఏర్పడాలి. పుస్తకాల ప్రచురణ, అమ్మకాలు, పంపిణీ వంటి ఉమ్మడి అంశాలకు ఒక సమష్టి కార్యాచరణ అవసరం. ప్రభుత్వం నుంచి సానుకూల విధాన నిర్ణయాలను, ప్రోత్సాహకాలను రాబట్టవలసి ఉంది. సాహిత్యాభిమానులైన వ్యక్తిగత, సంస్థాగత దాతలను భాగస్వాములను చేయవలసి ఉంది. ఈ మధ్య బెంగళూరులో జరిగిన బుక్ బ్రహ్మ సాహిత్యోత్సవంలో దక్షిణ భారత ప్రచురణకర్తల ఫోరమ్ ఏర్పాటు మీద ప్రతిపాదనలు వచ్చాయి. తమిళ, కన్నడ, మలయాళ సమాజాల్లో సాహిత్యం, పఠనం సాంస్కృతిక విశేషాలుగా, ప్రజా అభిరుచులుగా బలంగా నాటుకుని ఉన్నాయి. తెలుగు సమాజాల్లో ఆ విలువ లోపించింది. బలమైన కళా సాంస్కృతిక వాతావరణం లేకపోవడం, సమాజం బౌద్ధిక స్థాయిని, చైతన్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఆ లోటును కొంతైనా భర్తీ చేయగలిగే ప్రభావం వేయాలని ఈ ఫెస్టివల్ ఆశిస్తున్నది. కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్ జరుగుతోంది. కానీ, అందులో ప్రాంతీయ, స్థానిక సాహిత్యానికి అతితక్కువ ప్రాతినిధ్యమే దక్కుతోంది. ఆంగ్ల, శిష్ట పాఠకసమాజాన్ని దృష్టిలో పెట్టుకుని దాని రూపకల్పన జరుగుతోందనే అభిప్రాయం ఉంది. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగుశాఖ ఆధ్వర్యంలో ఆమధ్య ఒక సాహిత్యోత్సవం జరిగింది. ఒక మంచి, ప్రశంసనీయమైన ప్రయత్నం. అయితే, ప్రధానంగా అది సెమినార్ నమూనాలో జరిగింది. సాహిత్యశ్రేణుల మధ్య సంభాషణకు పరిమితమైన ఆస్కారమే ఉండింది. ఉత్సవ వాతావరణంలో సాహిత్య సమావేశాల నిర్వహణ ఒకనాడు తెలుగు ప్రాంతాలలో జరిగేది. 1953లో అలంపూర్‌లో జరిగిన ఆంధ్రసారస్వత పరిషత్ ఏడో వార్షికోత్సవాలు, అన్ని తెలుగు ప్రాంతాల రచయితల ప్రాతినిధ్యంతో ఘనంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆ సభలకు అతిథిగా రావడం ఒక విశేషమైతే, హైదరాబాద్ నుంచి ఒక ప్రత్యేక రైలు ఆ సమావేశాల కోసం నడిపారు. సాహిత్య అకాడమీ, యువభారతి వంటి సంస్థల వార్షిక కార్యక్రమాలు ఎంతో సందడిగా జరిగేవి. ఆ ఉత్సవాలకు కొన్ని పరిమితులు, పట్టింపులు ఉండి ఉండవచ్చును కానీ, సాహిత్యాభిమాను లందరూ వాటికి హాజరయ్యేవారు. ఆ కాలంలో పాలక రాజకీయాలలో ఉండేవారికి సైతం సాహిత్యాసక్తులు ఉండేవి. ప్రాబల్య వర్గాలలో ఇప్పుడు ఆ స్పర్శ కూడా కనిపించడం లేదు. ఈ పరిస్థితి ప్రభుత్వ సాంస్కృతిక, సాహిత్య విధానాల మీద ప్రతికూల ప్రభావాలు వేస్తోంది. సృజనాత్మకత, భావుకత, పుస్తకపఠనం వంటివి ప్రధానాంశాలే కావన్న ధోరణి ప్రబలిపోయింది. ఇతర దక్షిణ రాష్ట్రాలలో ఉన్న వాతావరణం మన దగ్గర లేదంటే, అందుకు ఈ చారిత్రక, సామాజికార్థిక కారణాలన్నీ ఉన్నాయి. తెలుగు, దక్కనీ సాహిత్యాలు ప్రధానంగా, తక్కిన దక్షిణాది భాషసాహిత్యరంగాలను కూడా కలుపుకుంటూ ఛాయా లిటరేచర్ ఫెస్టివల్ (సిఎల్ఎఫ్) జరుగుతున్నది. సాహిత్యాన్ని సమీక్షించుకోవడం, పరిచయం చేసుకోవడం మాత్రమే కాక, సాహిత్య, అనుబంధ రంగాల బృందాల మధ్య కలివిడికి, సంప్రదింపులకు ఈ ఉత్సవం ఆస్కారం కల్పిస్తుంది. ప్రముఖ రచయితలతో నేరుగా ముఖాముఖీకి వేదిక కల్పిస్తోంది. వివిధ భాషాసాహిత్యాల ప్రచురణకర్తల మధ్య సంభాషణ పెరిగి, తెలుగు సాహిత్యం పొరుగుభాషలలోకి వెళ్లే ఆస్కారం కలుగుతుంది. బుక్ బ్రహ్మ సాహిత్యోత్సవం నుంచి ప్రేరణ పొంది, చిన్నస్థాయి ఆరంభ ప్రయత్నంగా, ఇది ప్రారంభమవుతున్నది. స్పందనను బట్టి మున్ముందు మరింత పెద్దస్థాయిలో ఉత్సవాలను ఆశించవచ్చు. చర్చాంశాలు, పాల్గొనేవారి ప్రాతినిధ్యం విషయంలో మీ ఎంపికలు ఏ ప్రాతిపదిక మీద సాగాయి? సాహిత్యం విశాల క్షేత్రం. ఇటువంటి కార్యక్రమాలలో నమూనాలను మాత్రమే స్పృశించగలం. సాహిత్య వస్తువులో కానీ, సృజనరీతులలో కానీ కనిపిస్తున్న మార్పులను, ప్రభావవంతమైన ధోరణులను చర్చించడం ద్వారా మొత్తం సాహిత్యరంగం లాభపడుతుంది. కాలలక్షణాన్ని పుణికిపుచ్చుకున్న అక్షరాలే, సాహిత్యాన్నికానీ, సమాజాన్ని కానీ మునుముందుకు నడిపిస్తాయి. ప్రగతిశీల, ఉదార భావరంగాలకు, వాటి వివిధ ఛాయలకు చెందిన సాహిత్యాన్నే ఈ ఫెస్టివల్ పరిగణనలోకి తీసుకుంటుంది. పలు సాహిత్య ప్రక్రియలకు, వాటిలోని ధోరణులకు ప్రాతినిధ్యం వహించేవి చర్చాంశాలుగా ఉంటాయి. సాధ్యమైనంతవరకు అన్ని ప్రాంతాల వారికి, నేపథ్యాల వారికి స్థానం ఉండేట్టు చూశాము. అందరికీ, అన్నిటికీ చోటు కల్పించామని చెప్పలేము. అది సాధ్యం కూడా కాదు. స్థల కాల పరిమితులు ఉంటాయి. ఒకరోజు కార్యక్రమంలో సాధ్యమైనంత వైవిధ్యం ఉండేట్టు చూశాము. కార్యక్రమ వివరాలను పరిశీలిస్తే,


# చీకటి వెలుగుల రంగేళి



భాషలో అదో విచిత్రం. వ్యతిరేక పదాలు పక్కపక్కనే ఉంటాయి, జంటగా సాగుతూ ఉంటాయిబీ మంచిచెడు, పాపంపుణ్యం, కీర్తి పకీర్తిబీ అలాగే, వెలుగు%-%చీకటి! అసలు జగత్తులో ఉన్నదంతా చీకటే, వెలుగు రాగానే అది మాయమవుతుంది. వెలుగు నిచ్చేది దీపం. ప్రకృతి వెలిగించిన అతిపెద్ద దీపం సూర్యుడు. ఆయన సంచారానికి వెడుతూ వెడుతూ తన కాంతిని నింపి ఆకాశపు నట్టింట ఉంచే చిన్నా, పెద్దా ప్రమిదలే నక్షత్రాలూ, చంద్రుడూ. తెలతెల్లని సూర్యుడు ఉదయించగానే, నల్లని పెనుచీకటులన్నీ కాకుల్లా ఎగిరిపోయాయంటాడు ఓ కవి. మనిషి జీవితంతో పడుగూ పేకలా అల్లుకుపోయిన ఉపమానం 'చీకటి వెలుగు'లను మించి మరొకటి లేదు. అందుకే, 'చీకటి వెలుగుల రంగేళి, జీవితమే ఒక దీపావళి' అంటాడొక సినీకవి. 'దీపాలు బాగుంటాయి, పాపల్లాంటి దీపాలు, కనుపాపల్లాంటి దీపాలు, దీపం ఆసరాతో చీకటి నైజాన్ని తెలుసుకో, పాపం ఆసరాతో మానవుడి నైజాన్ని తెలుసుకో' అంటాడు %-% కవి తిలక్. దీపోపమానం మహాకవి కాళిదాసుకు ఏకంగా దీపశిఖ అనే బిరుదునే తెచ్చిపెట్టింది. విదర్భ రాకుమారి ఇందుమతీదేవి స్వయంవర సభలో వరమాల పుచ్చుకుని ఒక్కొక్క రాజునే దాటివెడుతున్నప్పుడు అచ్చం దీపశిఖలా ఉందని తన రఘు వంశ కావ్యంలో వర్ణిస్తాడాయన. ఆమె తనను సమీపించగానే ఆశతో వెలిగిపోయిన రాజుల ముఖాలు, తమను దాటిపోగానే నిరాశతో నల్లబడిపోయాయంటాడు. రఘు మహారాజు కొడుకు అజుడు %-% ఒక దీపం వెలిగించిన మరో దీపంలా %-% రూపంలో, శౌర్యంలో, ఔన్నత్యంలో ముమ్మూర్తులా తండ్రి పోలికేనంటాడు. అంటుకున్న అడవి దీపాలతో రాత్రిళ్ళు చీకటిని జయించే తొలిపాఠాలు మనిషికి నేర్పింది కూడా ప్రకృతే. అప్పటినుంచి సంస్కృతీ, నాగరికతల మీదుగా మనిషి వెలుగుల ప్రస్థానం బహుముఖ దీపతోరణాలతో ముందుకు సాగుతూ జీవితాన్ని నిత్య దీపావళిగా మలుస్తూనే ఉంది. 'ఆరని ఎర్రని దీపంగా, నిరంతర జీవన తాపంగా, తనను తాను కాల్చుకుని భస్మ మయే మోహన శాపం'గా కూడా తిలక్ అభివర్ణించిన దీపం, దేశ కాల మత భేదాలకు అతీతంగా సర్వత్రా మనిషికి దారిదీపమవుతూనే ఉంది. దీపాల వరుసలతో ఇళ్ళు, గుళ్ళు, రహదారులతో సహా సమస్త పరిసరాలనూ సముజ్వలం చేయడం పితృదేవతా హ్వానంలో భాగంగానే మొదలైందంటారు. మెక్సికోతో మొదలుపెట్టి, కంబోడియా, బర్మా, చైనా, జపాన్, ఈజిప్టు, రోమ్ సహా దాదాపు ప్రపంచ వ్యాప్తంగా ఏదో ఒక రూపంలో దివ్వెల పండుగ జరుపుకోవడం పరిపాటిగా వస్తోంది. మన దగ్గర దీపావళి పండుగ మూలాలు అతిప్రాచీన కాలంలోనే ఉన్నాయనీ, 'ఉల్కాదానం' పేరిట అది మన పురాణాలకు ఎక్కిందనీ, దీపాలు వెలిగించడంతోపాటు, సూరేకారం వంటివి ఉపయో గించి పేలుళ్లను సృష్టించడం కూడా అప్పటినుంచీ ఉందని అంటున్నవారూ ఉన్నారు. నింగీనేలా దద్దరిల్లే పెను శబ్దాలతో, ఆకసాన చిత్రవిచిత్ర కాంతులతో రంగుల రంగ వల్లులు తీర్చే బాణాసంచా వాడకం మాత్రం మనకు పదిహేనవ శతాబ్దిలోనే పరిచయ మైందనీ, బహుశా అది చైనా నుంచి వ్యాపించిందనీ, తుపాకీ మందు కనిపెట్టడం దానికి ప్రారంభమనీ అంటున్నారు. ఆ విధంగా తుపాకీ మందుతో జమిలిగా అల్లుకున్న బాణా సంచా రాజులకు యుద్ధ, వినోదాలు రెంటితోనూ అలరిస్తూ వచ్చిందనీ, పోర్చుగీసు వర్తకుల ద్వారా తమకు పరిచయమైన బాణాసంచా ధగధగలను, ఫెళఫెళలను విజయ నగర రాజులు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆస్వాదించేవారనీ చరిత్ర. అయితే, 'చీకటి వెలుగుల' మధ్య ఎడం లేకపోవడం భాషావైచిత్రే కాక, ప్రకృతి వైచిత్రి కూడా! పెద్ద ఎత్తున బాణసంచా జోడింపుతో రానురాను దీపావళి వెలుగులు పర్యావరణ, ప్రజారోగ్యపరమైన సమస్యల చీకట్లనూ వెంటబెట్టుకుని వస్తున్నాయి. సమస్య తీవ్రరూపం ధరించడంతో, ఢిల్లీలో బాణసంచా వాడకంపై పూర్తి నిషేధం విధించిన సుప్రీంకోర్టు తాజాగా కొన్ని ఆంక్షలూ, హెచ్చరికలతో ఆ నిషేధాన్ని సడలించింది. కాలుష్యాన్ని తగ్గించే బాణసంచా రకాల వాడకంతోపాటు నిర్దిష్ట సమయాల్లో, నిర్దిష్ట కాల పరిమితుల్లో మాత్రమే బాణసంచా వినియోగించాలని ప్రభుత్వాలూ చెవినిల్లు కట్టుకుని చెబుతున్నాయి. బాణసంచా కాల్పులకు ప్రత్యేక స్థలాలను కేటాయించడం ద్వారా అమెరికా లాంటి కొన్ని దేశాలు ఈ సమస్యను ఉభయతారకంగా పరిష్కరించుకున్నాయి. ఆ ఒరవడిని ఇప్పటికిప్పుడు మనం పూర్తిగా అనుసరించలేమనుకున్నా, ఇతోధిక జాగ్రత్తలు అత్యవసరం. కాటుక, కన్నే పోగొట్టకూడదుబీ వెలుగుల విస్ఫోటం చీకటి వాకిట మనల్ని నిలబెట్టకూడదు. అతి అనర్థం, మితిలోనే అందం, ఆనందం.

# అధికారంలో ఉన్నా అణగారినవారే.. వ్యవస్థ లోతుల్లోని కుల పక్షపాతం

అధికారంలో ఉన్నా అణగారినవారే..
వ్యవస్థ లోతుల్లోని కుల పక్షపాతం




అత్యున్నత అధికార పీఠాలు అణగారిన వర్గాలకు అందుబాటులోకి వచ్చినా, సామాజిక వాస్తవికత ఆ పదవులను కూడా వివక్షా క్షేత్రాలుగా మారుస్తోంది. ఈ అధికార-సామాజిక వైరుధ్యం భారత ప్రజాస్వామ్యంలో సామాజిక న్యాయ సాధనకు సవాలుగా పరిణమించి అణగారిన వర్గాల ప్రతీకార ఆవశ్యకతను నొక్కి చెబుతోంది.

**రాజకీయాలు అంటని ప్రేమ కవిత!**

అణగారిన వర్గాలు కేవలం పదవులను పొందడం మా త్రమే కాకుండా, ఆ పదవుల ద్వారా వ్యవస్థాగతమైన వివ క్షను సమూలంగా ఎదుర్కొనే చట్టబద్ధమైన అధికారా న్ని సాధించాలని. అలాగే వ్యవస్థీకృత వివక్షను ఎదు ర్కొనేం దుకు రాజకీయ అధికారం, ఏకీకృత శక్తి తప్పనిసరి అని ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు తెలియజేస్తున్నాయి.

**ఒక టిక్, ఒక జీవితపు సంక్షోభం.. డిజిటల్ లోన్ల సత్యం**

**న్యాయవ్యవస్థలో దాగిన కులతత్వం**

భారతదేశ 52వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అణగారిన నేపథ్యం నుంచి ఈ అత్యున్నత పదవికి చేరుకున్నారు. ఆయన స్థానాన్ని అంగీకరించలేని కులతత్వ రాజ్యాధికార ఆధిపత్యం ఇటీవల కోర్టు హాలులోనే ఒక న్యాయవాది దాడి చేసేందుకు ప్రయత్నించడం ద్వారా బహిర్గతమైంది. ఈ దాడి న్యాయవ్యవస్థను ధిక్కరించడమే కాక, దీని వెనుక అణగారిన నేపథ్యం పట్ల ఉన్న తీవ్ర పక్షపాతమే దాగి ఉందని స్పష్టమైంది. ఈ ఘటనపై జరిగిన దేశవ్యాప్త చర్చ, సమాజంలో అట్టడుగున ఉన్న కోట్లాది మంది నిస్సహాయ ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న తిరస్కరణకు, అగౌరవానికి ప్రతీకగా మారింది. ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ వివక్ష ఎదురైనప్పుడు, అది నిస్సహాయ ప్రజల గళాన్ని ఏకం చేసి, రాజ్యాంగ విలువలకు రక్షణగా నిలబడాల్సిన స్థానంలో సైతం పోరాడవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పింది. ఈ దాడిని అణగారిన నాయకత్వంపై ఆధిపత్య వర్గం చూపే తిరస్కరణగా, న్యాయవ్యవస్థ రాజ్యాంగ సమగ్రతను బలహీనపరిచేందుకు జరిగిన ధిక్కార చర్యగానే చూడాలి.

**సమాజ సంరక్షకులు పోలీసులు..**

**బ్యూరోక్రసీలోనూ వివక్షకు బలైన అధికారి..**

హర్యానా కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి వై. పురాణ్ కుమార్ ఆత్మహత్య ఘటన, ఉన్నత పదవుల్లోని వ్యవస్థీకృత వివక్షకు తిరుగులేని సాక్ష్యం. అణగారిన వర్గానికి చెందిన పూరన్ కుమార్, సీనియర్ అధికారుల నుంచి కులం పేరుతో వేధింపులు, అవమానాలు, తప్పుడు కేసుల బెదిరింపులు ఎదుర్కొన్నట్లు తన ఆత్మహత్య లేఖలో పేర్కొన్నారు. అత్యున్నత పోలీస్ అధికారిగా ఉన్నా, ఆయనను లక్ష్యంగా చేసుకుని వేధింపులు ఆత్మహత్యకు దారితీయడం.. అధికారం అట్టడుగు వర్గానికి చేరినా, దానిపై వివక్ష నీడ పడుతుందనడానికి నిదర్శనం. ఈ సంఘటన, అణగారిన సమాజంలో తీవ్ర ఆగ్రహాన్ని, అభద్రతా భావాన్ని రేకెత్తించింది. పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం జరగాలంటూ దేశవ్యాప్తంగా అణగారిన సంఘాలు ఏకమై నిరసనలు తెలుపడం, నిస్సహాయ ప్రజల గళం ఏకమవడానికి, అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాడటానికి కారణమైంది. ఉన్నత పదవిలో ఉన్న అధికారి ఆత్మహత్య, కేవలం పాలనా వైఫల్యం కాదు. ఇది వ్యవస్థీకృత దౌర్జన్యానికి, రాష్ట్ర నైతిక నిర్మాణానికి జరిగిన ఘోర విఘాతంగా విశ్లేషించబడుతోంది. ఈ విషాదం, ఉన్నత స్థానంలో ఉన్న బహుజనుడికి సైతం రాష్ట్ర యంత్రాంగం రక్షణ కల్పించడంలో వైఫల్యం చెందిందని నిస్సహాయులకు స్పష్టం చేసింది. ఈ అంతర్గత వైఫల్యంపై ఉద్యమం తలెత్తింది.

పర్యవేక్షణ బలోపేతం మంచిదే... కానీ బోధనకు మించిన భారం ఎందుకు?

**రాజకీయ అధికార పీఠంలోనూ అవమానమే!**

గతంలో ఒక మంత్రి పరిస్థితి గంజీల ఈగను గుంజేసినట్లు ఉండేది. ఇప్పుడు పీటలపై కుర్చోవడం, కుర్చీ నుంచి లేపడం, ఒక మంత్రిని, తోటి మంత్రి వివక్ష వాఖ్యలు చేయ డం, సదరు మంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలు, మాదిగ వర్గానికి చెందిన నాయకుడైనందునే జరిగాయని అణగారిన సంఘాలు ఆరోపించాయి. ఇలా ఏ కోణంలో చూసినా ఆ వాఖ్యలు మంత్రి పదవిలో ఉన్న తోటి మంత్రిపై చూపిన అగౌరవాన్ని ప్రతిబింబించాయి. అణగారిన సంఘాల ఒత్తిడితో చివరకు తోటి మంత్రి క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఈ ఘటన, తమ ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకోవడానికి, తమ రాజకీయ శక్తిని మరింత పటిష్టం చేసుకోవడానికి నిస్సహాయ ప్రజల గళం ఏకం కావాల్సిన ఆవశ్యకతను మరోసారి గుర్తు చేసింది. ఈ పోరాటంలో వ్యక్తిగత ఆత్మగౌరవం, వర్గ ఆత్మగౌరవంగా రూపాంతరం చెందుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

రాజకీయ వేదికపై ఆత్మగౌరవ యుద్ధం

తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అసెం బ్లీలో అక్బరుద్దీన్ ఒవైసీ నుంచి ఎదుర్కొన్న వ్యాఖ్యలు, అధికారంలో ఉన్నప్పటికీ గిరిజన నేపథ్యం పట్ల ఉన్న చిన్నచూపును ప్రతిబింబించాయని విమర్శకులు అరోపించారు. ఒవైసీ, తాను చెప్పేది సీతక్కకు అర్థం కావడం లేదంటూ, 'ఆమెకు ఉర్దూ, ఇంగ్లీష్ రాదు' అని వ్యంగ్యంగా మాట్లా డడం, గిరిజన ప్రాంతం నుంచి వచ్చిన నాయకురాలిని, ఆమె ఆదివాసీ గుర్తింపును, నేపథ్యాన్ని కించపరిచేలా ఉం దంటూ విమర్శలు వెల్లువెత్తాయి. పోరాటాల ద్వారా ప్రజా జీవితంలోకి వచ్చిన సీతక్కను లక్ష్యంగా చేసుకొని భాషా ప్రాతిపదికన అగౌరవపరచడం, కేవలం వివక్షకి నిదర్శనమని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ ఘటనలు అణగారిన వర్గాల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతుందనడానికి ప్రబలమైన సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని వాదిస్తున్నారు.

నిస్సహాయ ప్రజల ఏకగళం అవసరం!

అందుకే వ్యవస్థీకృత వివక్షను ఎదుర్కొనేందుకు రాజకీయ అధికారం, ఏకీకృత శక్తి తప్పనిసరి. కేవలం సంక్షేమం లేదా రిజర్వేషన్లు కాదు. ఇది వ్యవస్థాగత వివక్షను కూలదోసి, రాజ్యాంగ రక్షణను నిజంగా అమలు చేయగలిగే 'బలహీనుల కోసం బలమైన అధికారం' అనే సిద్ధాంతాన్ని భారత రాజకీయాల్లో స్థాపించడం. అణచివేతకు అంతిమ సమాధానంగా, దేశవ్యాప్త సామాజిక ఉద్యమానికి నాంది పలకాలని ఆశిస్తున్నారు. నిస్సహాయ ప్రజల గళం ఏకమై, రాజకీయ అధికారాన్ని తమ రక్షణకు, అభివృద్ధికి వినియోగించుకున్నప్పుడే, రాజ్యాంగ సమానత్వం సంపూర్ణంగా సాకారమవుతుంది.

# ఒక టిక్, ఒక జీవితపు సంక్షోభం.. డిజిటల్ లోన్ల సత్యం

ఒకప్పుడు పర్సనల్ లోన్ తీసుకోవాలంటే చాలా పెద్ద ప్రాసెస్ ఉండేది. లోన్ కోసం దరఖాస్తు చేయడం, బ్యాంకు అధికారులు దరఖాస్తుని పరిశీలించడం, వెరిఫికేషన్ కోసం బ్యాంకు సిబ్బంది ఇంటికి రావడం, ఆదాయ వివరాలు పరిశీలించిన తర్వాత లోన్ మంజూరు చేయాలా? వద్దా అని నిర్ణయించడం జరిగేది.. ఇలా చాలా పెద్ద ప్రాసెస్ బ్యాంకు అధికారులకు ఉండేది. ఈ మొత్తం ప్రాసెస్‌కు సుమారు మూడు నాలుగు వారాల సమయం పట్టేది.


**రాజకీయాలు అంటని ప్రేమ కవిత!**

ఇప్పుడు అన్‌లైన్‌లో పర్సనల్ లోన్ తీసుకోవడం నిమిషాల్లో పని జరిగి పోతుంది. లోన్ ఇచ్చే అన్‌లైన్ యాప్‌ల ద్వారా రుణాలు ఇస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆన్‌లైన్ లోన్ యాప్‌ల నిర్వాహకుల ఆగడాలు రోజురోజుకీ శృతిమించుతున్నాయి.

**అధికారంలో ఉన్నా అణగారినవారే.. వ్యవస్థ లోతుల్లోని కుల పక్షపాతం**

**రుణాలకు ఐదింతల వసూళ్లు...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు అధికారుల దాడులతో కొన్నాళ్ల పాటు ఇవి ఆగిపోయాయి. ఇప్పుడు వేధింపులు మళ్లీ షురూ అవుతున్నాయి. ఎటువంటి ఆధారాలు అవసరం లేకుండా లోన్ ఇచ్చేస్తున్నారు. సులభ పద్ధతిలో లోన్ ఇస్తామని ఆశ చూపి ఉచ్చులో పడ్డాక ఒకటికి ఐదింతలు ఇచ్చిన రుణాలను లాగుతున్నారు. రుణాలు తీసుకున్నవారు కట్టలేకపోతే గుర్తు తెలియని ఫోన్ నెంబర్ల నుంచి ఫోన్ చేస్తూ విచక్షణా రహిత సంభాషణలతో ఇబ్బందులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారు. రుణ గ్రహీత వ్యక్తిగత బయోడేటా చోరీ చేసి, దీని నుంచి వారి కుటుంబ సభ్యుల ఫోటోలు సేకరించి వాటిని న్యూడ్‌గా మార్ఫింగ్ చేసి మరి వేధింపులకు గురి చేస్తున్నారు. లోన్ యాప్‌ల ఏజెంట్ల దురాగతాలకు వందలాది మంది ప్రాణాలు గాలిలో




కలిసిపోతున్నాయి.

**సమాజ సంరక్షకులు పోలీసులు..**

**ఎక్కడ పడితే అక్కడ టిక్ చేస్తే..**

యువత రుణం పొందే ఆత్రుతలో కనీసం నియమావళిని చదవకుండా అడిగిన దానికి ఓకే అని టిక్ చేస్తూ చకచక ముందుకు సాగిపోతున్నారు. ఇక్కడే అసలు సమస్య మొదలవుతుంది. బ్యాంక్ అకౌంట్, ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్, పాన్ కార్డు నెంబర్ వ్యక్తిగత బయోడేటా యాప్‌ల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. సైబర్ నేరగాళ్లు వాటి ఆధారంగా వ్యక్తిగత సమాచారాన్ని చోరీ చేసి వేధిస్తూ వాళ్లకు కావాల్సినంత డబ్బు గుంజుతున్నారు. ప్రశ్నిస్తే వాళ్లు సేకరించిన డేటాతో వాళ్ళు ఇష్ట రాజ్యంగా ముప్పు తిప్పలు పెడుతున్నారు. పిల్లలు ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పలేక ఆవేదన భరించలేక ఒకటికి ఐదింతలు అయినా అప్పు తీర్చలేక ఒత్తిడితో ఆత్మహత్యలు పాల్పడుతున్నారు.

**పర్యవేక్షణ బలోపేతం మంచిదే... కానీ**

**బోధనకు మించిన భారం ఎందుకు?**

**పచ్చి బూతులూ, మార్ఫింగులూ..**

బడుగు జీవులు, విద్యార్థులు, నిరుద్యోగులు, చిరుద్యోగులు, ఇలాంటి సూక్ష్మరుణాల వైపు ఎక్కువగా మొగ్గ చూపుతున్నారు. నిరుద్యోగులకు కొలువులు లేక చిరుద్యోగులు, చిరువ్యాపారులు ఎంత వడ్డీ అయినా అప్పు దొరకడమే మహద్భాగ్యమనుకున్న పరిస్థితుల్లో సూక్ష్మ రుణాలిచ్చే ఈ యాప్‌లు విపరీతంగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. సకాలంలో రుణాలు చెల్లించకపోతే లోన్ యాప్‌ల నిర్వాహకులు వేధింపులకు గురిచేస్తున్నారు. పచ్చి బూతులు తిడుతూ, అసభ్యకరంగా మాట్లాడుతూ అవమానించడం, వినకపోతే ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో షేర్ చేయడం వంటివి చేస్తున్నారు.

**ఒక్కసారి చిక్కితే అంతే సంగతులు..**

ఈ రోజుల్లో మధ్య తరగతి కుటుంబం జీవితం నడవాలంటే మహా అద్భుతమే. అందుకే కొందరు అప్పులు చేస్తూ తిప్పలు పడుతుంటారు. అలాంటి వారికే ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా అప్పులు ఎర వేస్తుంటాయి. ఒక్కసారి చిక్కితే అంతే సంగతులు. తీసుకునే దాకా ఫోన్లతో ఒక తంటా.. తీరా తీసుకున్నాక మరో తంటా. ఏజెంట్ల వేధింపులు, చట్టవిరుద్ధమైన విధానాలు, క్రూరమైన దురాగతాలతో నానా ఇబ్బందులు పడాల్సిందే. వీటి బారిన పడి మరింత మంది మోసపోకుండా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని అక్రమ లోన్ యాప్‌ల నిర్వాహకులను కఠినంగా శిక్షించాలి.

**ఏ నియంత్రణా లేని లోన్ యాప్‌లు..**

ఈ తరహా ప్రైవేట్ లోన్ యాప్‌లను చైనా, సింగపూర్, ఇండోనేసియా తదితర ఇతర దేశాలకు చెందినవారు ఎక్కువగా నిర్వహిస్తున్నారు. మన చట్టాలను పట్టించుకోకుండా ఇక్కడి వారికి అప్పులిచ్చి అడ్డగోలుగా వడ్డీలు వసూలు చేస్తున్నారు. తీర్చని వారిని రకరకాలుగా వేధిస్తున్నారు. ఈ వ్యవహారాలపై వేలకొద్దీ ఫిర్యాదులు అందుతున్నా కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో వీటి నియంత్రణకు ఎటువంటి వ్యవస్థ ఏర్పాటు చేయలేదు.

# రైల్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



తాడేపల్లిగూడెం(**అక్షర విజేత**) : పశ్చిమ గోదావరి జిల్లా బ్యూరో: రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రైల్వే జోనల్ కమిటీ మెంబర్ రవి అగర్వాల్ విజయవాడ డివిజన్ సీనియర్ ఏడిఆర్ఎం అడ్విన్ ని కోరారు. ఏలూరు రైల్వే స్టేషన్ లో మంగళవారం అమృత సంవాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏలూరు, తాడేపల్లిగూడెం స్టేషన్లలో ఒకటో నెంబర్ ప్లాట్ ఫారం పై రైలు రావాలని కోరారు. కాకినాడ నుండి విజయవాడ ప్యాసింజర్ లో 8 బోగీలకు బదులు 12 లేదా 14 బోగీలు నడపాలని కోరారు. విజయవాడ - రాజమండ్రి ప్యాసెంజర్ రైలును షెడ్యూల్ ప్రకారం నడపాలని, తాడేపల్లిగూడెంలో రెండవ, మూడో నెంబర్ ప్లాట్ ఫామ్ లో ఫుడ్ ఓవర్ బ్రిడ్జి టూ టౌన్ వరకు పొడిగించాలని కోరారు. తాడేపల్లిగూడెం పలు ట్రైన్లో నిలుపుదల కోసం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. తాడేపల్లిగూడెంలో పలు రైలను నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఒక ట్రైన్ కాకినాడ లేదా విశాఖపట్నం నుంచి గాని అయోధ్య , కాశీకు , అరుణాచలంకు తాడేపల్లి ఏలూరు మీదుగా ట్రైను ప్రారంభించవలసిందిగా కోరారు.

# ఎమ్మెల్యే సహాయంతో మస్కట్ నుండి ఇండియాకు



తాడేపల్లిగూడెం (**అక్షర విజేత**) : పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ఆర్థికంగా వెనుకబడి కుటుంబ పోషణ కొరకు ఇతర దేశాలకు వెళుతున్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బోలిశెట్టి శ్రీనివాస్ కోరారు. తాడేపల్లిగూడెం కొబ్బరి తోట సీతారాంపేట కి చెందిన మన్నే ఆదిలక్ష్మి మస్కట్ లో కొంతకాలంగా కూలి పని చేస్తూ ఉండేది, ఈ మధ్యకాలంలో ఆమెకు అనారోగ్య సమస్య ఏర్పడడంతో తాడేపల్లిగూడెం లో ఉంటున్న తల్లి కి విషయం తెలియజేసింది. ఆర్థిక పరిస్థితుల్లో కొట్టుమిట్టా డుతున్న ఆమె తల్లి దిక్కుతోచని స్థితిలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ని కలిసి తన బాధ చెప్పుకుంది . వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మస్కట్ కు బృందాన్ని పంపించి ఆమె విమానం చార్జీలు ఇచ్చి ఇండియాకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మన్నే ఆదిలక్ష్మి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# భీమవరం డిఎస్పి పై డిప్యూటీ సీఎం ఆగ్రహం

భీమవరం (**అక్షర విజేత**) : పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: భీమవరం డిఎస్పి జయ సూర్య పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమవరం పరిధిలో జూద శిబిరాలను ప్రోత్సహిస్తున్నారని, సివిల్ వివాదాల్లో జ్యూస్ చేసుకుంటున్నారని డిఎస్పి పై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి నేతల నుంచి ఫిర్యాదులు అందరంతో పవన్ కళ్యాణ్ జిల్లా స్పీచ్ మాట్లాడారు. జయ సూర్య వ్యవహార శైలిపై వెంటనే నివేదిక పంపాలని ఆయన ఎస్పీని ఆదేశించారు. డీఎస్పీ పై వచ్చిన ఆరోపణలను హోం మంత్రి అనితకు, డిజిపి గుప్తాకు తెలియజేయాలని తన కార్యాలయ అధికారులను పవన్ ఆదేశించారు. దీంతో పవన్ కళ్యాణ్ ఫిర్యాదును ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. హోం మంత్రి, డిజిపి, పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో బిటి అయినట్లు తెలిసింది.

# బిజెపి సీనియర్ నాయకులు బొడ్డు రామకృష్ణ మృతి



గోపాలపురం (**అక్షర విజేత**) : భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు రామకృష్ణ ఇటవలె మరణించారు. కుటుంబాన్ని పరామర్శించడాన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గు బాటి పురందేశ్వరి , గోపాలపురం ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజ్, నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజ్, వీరితో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. వీరు లేని లోటు పార్టీలో ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కొర్లపాటి రాము సొసైటీ మండల అధ్యక్షుడ ఎడ్లమూడి రమేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మర్వలేని పండగ..

దీపాలి పండుగ అంటే నాకు అమ్మమోలిల్లే యాదికొస్తది. ఆ సమత్సరం దీపాలికి పోయినం. మేమంత గ్యాంగ్ లెక్క. ఒకటి, రెండేళ్ల వయసు తేడా పిల్లలం. దగ్గరదగ్గర తొమ్మిదిమందిమి. గప్పుడు మాకు బెల్లప్పల యావెక్కువుండే. తాత మాకు అందకుండ ఉండాలనని బీర్వ మీద దాశి పెట్టేటోడు. పూజనేమో సాయంత్రం ఉంటుండే. అది అయిపోయినంక గని బెల్లప్పలు ఎవ్వరు ముట్టుకోకుగూడదు. గప్పటిదాక ఉండాలనంటే మాకు పరీక్షే.

రాజకీయాలు అంటని ప్రేమ కవిత!

ఏటా నవంబర్ మాసంల వచ్చే దీపాలి పండుగ అంటే మా తాతకి శాన ఇస్టం. ఆ పండుగకి పది దినాల ముందు సందే ఇల్లంతా సున్నమేసి కొత్త కాంతులు తీసుకొచ్చేటోడు. శాతగాకున్న ఇంకొకళ్ల సాయం కోరకుండ ఇంట్ల ఉన్న అర్రలు, గోడలకు దగ్గరుండి సున్నం ఏసేటోడు. ఇంగ పండుగ ముందురోజు అమ్మ, నైన, అన్న, చెల్లె అంత కలిసి పోయేటోలం. కొండలు, గుట్టలు, చెట్లు అన్ని దాటుకొని ఎన్నో వందల మైళ్లు పయాణం జేసి బోతుంటే ఎంతో సంబురంగుండేది.

అధికారంలో ఉన్నా అణగారినవారే.. వ్యవస్థ లోతుల్లోని కుల పక్షపాతం

ఆ ఊర్లనే ఉండే మామలు, అత్తలు, ఆళ్ల పిల్లలంతా వచ్చేటోలు. అప్పటికే గడపలకి కట్టిన మామిడి తోరణాలు, పసుపుపచ్చ, నారింజ రంగులోనున్న బంతిపూలు వరుసగా పేర్చి కట్టిన ముద్దబంతిపూల దండలు మాకు స్వాగతం జెప్పేవి. ఏ అరుగు జూసిన ఇదే తీరు. జెర్ర షికటి కాంగనే మట్టి కుందులల్ల నూనె పోసి గూట్లల్ల దీపాలు పెట్టేది అమ్మమ్మ. మాకు కొనుకొచ్చిన టపాసులు, చిచ్చుబుడులు అన్ని తీసి బైట అరుగు మీద పర్చి ఎవరికెన్ని కాల్చాలోనే లెక్కలేసుకునేటోళ్లం. అది గూడ మితంగనే! గల్లంత టపాకుల లొల్లితో ఆ రాత్రంత మోగిపోయేది. తాత, అమ్మమైతే ఇద్దరు మబ్బుగల లేషి తలసానం జేసి కొత్త బట్టలు కట్టుకునేటోళ్లు. పొద్దటినుంచి ఒకపొద్దాయే!

ఒక టిక్, ఒక జీవితపు సంక్షోభం.. డిజిటల్ లోన్ల సత్యం

ఇంకోపక్క అత్తలు, అమ్మ, పెద్దమ్మలు కల్సి వంట పనులు చూసుకునేటోళ్లు. మామలు, పెద్దనైనలు ఒకచోట జేరి యాపారాల గురుంచి అర్సుకునేటోళ్లు. అమ్మమ్మ, తాత ఇద్దరు దేవుని అర్రల్లనే ఉండేటోళ్లు. ముందుగల అర్రంత సుబ్బరంగా తడిగుడ్డతో తుడిసి ఎర్రమన్నుతో అలికి పసుపు, కుంకుమ బొట్లు వెట్టేది. ఆ దినం పత్యేకంగా కొలిషే ఎల్లమ్మ తల్లి పతిమను, మిగిలిన దేవుళ్ల పతిమలను ముత్యంలెక్కనే తుడిసి సిద్ధం జేసేది. తాతనేమో పతిమకి నాలుగుమూలల పందిరి గోసమని ఇరవైఒక్క బంతిపూల జొప్పున నూటైదు పూలతో పందిరి తయారుజేసేటోడు. అట్ల లెక్కతో గట్టుడు ఓ పద్ధతి అంట. తమలపాకులు, వక్కలు, ఓ రైక ముక్క, ఆచింతలు, పూలు, పళ్ళు తీసి పక్కకు పెట్టుకుటుండే.

సమాజ సంరక్షకులు పోలీసులు..

ఆరు కాంగనే అందరు పూజ కాడనే ఉంటుండే. పూలతో ముస్తాబు జేసి, గంధంబొట్లు వెట్టి, ముందుగల సిద్ధం జేసుకున్న రైకముక్క, ఆకు, వక్కలు, పళ్లు%ొ% అటెంక పంచామృతం, బెల్లన్నం, బెల్లప్పలు, తొమ్మిది లేదంటే పదకొండు కూరగాయలతో జేసిన కలగూరని ప్రసాదంగా పెట్టడం, అటెంక శాస్త్రోక్తంగా ఎల్లమ్మ తల్లి(ఇంటి దేవత)ని కొలిచి, కొబ్బరికాయ కొట్టి, ఆఖరికి మంగళారతితో ముగింపు జెప్తుండే! ఎప్పుడెప్పుడు బైటికి ఉర్కి ఆ వెలుగుజిలుగులను కళ్ళల్ల నింపుకుందామనకునేటోళ్లం మేము. పూజంత అయిపోయినంక పంచామృతంతో ఒకపొద్దు ఇడ్చేటోళ్లు అమ్మమ్మ, తాత. ఈ నోము చేసిన వాళ్ళకి, పూజకొచ్చినోళ్ళకి ముందుముందు పనులు మంచిగ జేసుకొని, ఆరోగ్యంగా బతకాల్నని నోముకుంటరంట. మామలు, తాత ఆ ఊర్ల ఉన్నోలందరికి శానవరకు మొగ్గమే బతుకుదెరువు, కులవృతి కూడ! ఎవరింట్ల ఆళ్లకు సొంతంగా మొగ్గం గుంతలు ఉండేవి. పతిది ఇంట్లోల్లే పాలు పంచుకునేటోళ్లు. నూలు ఉడకవెట్టడం, ఆసు బోయడం, కండలు పట్టడం గిట్ల అన్ని పనులు సిన్నప్పటిసందే సూసి, జేయడం... ముందు తరాలోళ్లకు అందివ్వడం గొప్పనుకునేటోళ్లు. రానురాను నేతన్నలకు పని లేక, ఉన్నా గిట్టుబాటుగాక సొంత మొగ్గాలు గూడ మూలకి పడినయి. కూలికి మొగ్గాలు నేస్తూ బతుకులు సాగిస్తున్నరు నేతన్నలు. ఇంకొంతమంది పిల్లల కోసమని ఇష్టమైన మొగ్గం పని ఒదులుకొని పట్నంల ఉండబట్టిరి. ఇట్ల ఎన్ని కష్టాలున్న దీపాలికి నోముకున్న పతి ఒకళ్లు ఊర్లనే జేసుకునేటోళ్లు. ఓ నాలుగురోజులుండి మనసు నిమ్మలం జేసుకునేటోళ్లు. పూజ ఐపోంగనే అందరం కూసోని ఇష్టమైన బెల్లప్పలు, సప్పటి పప్పుతో తింటుంటే ఆ కాంబినేషన్ మస్తుగుంటుండే! తిన్నంక అందరం మిద్ద మీదకి జేరుతుండే. నిలవడి జూస్తే ప్రతి ఇంటి మిద్ద మీద ఆలోళ్ళతో సరదాగా ముచ్చట్లు

# సీఎం.ఆర్.ఎఫ్ సాయంతో ప్రజారోగ్యానికి కూటమిప్రభుత్వ ఎనలేని ప్రాధాన్యత : మాజీమంత్రి ప్రత్తిపాటి.







చిలకలూరిపేట (**అక్షర విజేత**) : వైసీపీ సానుభూతిపరులు, కార్యకర్తలకు కూడా మెరుగైన వైద్యసేవలు అందిస్తున్న ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదే : ప్రత్తిపాటి 31 మంది లబ్ధిదారులకు రూ.18లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందచేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి సీఎం.ఆర్.ఎఫ్ సాయంతో కూటమిప్రభుత్వం ప్రజారోగ్యానికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందనే సత్యాన్ని వైసీపీకార్యకర్తలు కూడా గ్రహించారని, తమ అనారోగ్య సమస్యల్ని సోషల్ మీడియా ద్వారా మంత్రి లోకేశ్ కు తెలియచేయడమే అందుకు నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో యడ్లపాడు, నాదెండ్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అర్హులైన 31 మందికి రూ.17.68 లక్షల విలువైన చెక్కుల్ని స్వయంగా అందించిన అనంతరం ఆయన మాట్లాడారు. తన పాలనలో రాష్ట్ర వైద్యరంగాన్ని కేవలం ఆదాయవనరుగా చూసిన జగన్, పేదల ఆరోగ్య రక్షణ విస్మరించి వారి ప్రాణాలతో ఆటలాడాడని, వేలకోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్ పెట్టాడన్నారు. ప్రజారోగ్యాన్ని రక్షించే కేంద్ర ప్రాయోజిత పథకాలకు కూడా సకాలంలో రాష్ట్ర వాటా చెల్లించకుండా ప్రజారోగ్యాన్ని గాల్లో దీపంగా మార్చాడన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ కు ప్రభుత్వ వాటా నిధులు ఇవ్వని జగన్.. నేడు మెడికల్ కాలేజీలు తానే తెచ్చానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు పోపూరి వెంకయ్య, రాఘవయ్య, వెంకట రత్తయ్య, నాగేశ్వరరావు, గుర్రం స్వాములు టీడీపీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుడా నీకు వందనం.... నీ అనిర్వచనీయ త్యాగాన్ని మేము మరువం.

**పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అక్టోబర్ 21 వ తేదీ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమమును నిర్వహించిన పల్నాడు జిల్లా పోలీసులు.**





పల్నాడు జిల్లా (**అక్షర విజేత**) : ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఐఏఎస్ మరియు నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు నర్సరావుపేట లింగంగుంట్ల లోని పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు పల్నాడు జిల్లా ఏ ఆర్ డి.ఎస్.పి జి.మహాత్మగాంధీ పర్యవేక్షణలో అడ్మిన్ ఆర్.ఐ యం.రాజా పరేడ్ కమాండర్ గా ఈ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమం సందర్భంగా స్మృతి పరేడ్ నిర్వహించి విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ పోలీస్ అమర వీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది ముఖ్యఅతిథిగా హాజరైన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల మాట్లాడుతూ సమాజానికి పోలీసు వారు చేసే సేవలు అనిర్వచనం. పోలీస్ వ్యవస్థ లేని సమాజాన్ని మనం ఊహించలేం. పోలీసు వ్యవస్థ లేకపోతే సమాజంలో సంఘవిద్రోహ శక్తుల ఆగడాలకు అడ్డువుండదు. దేశ సరిహద్దుల్లో సైనికులు, దేశంలో పోలీసులు నిత్యం పహారాకాస్తు ప్రజల ధన మాన ప్రాణాలను రక్షిస్తున్నారు. ఈ క్రమంలో ఎంతోమంది పోలీస్ వారు సంఘవిద్రోహ శక్తులను అణచివేసే క్రమంలో తమ ప్రాణాలను అర్పించి అసువులు బాసినారు. వారి ప్రాణత్యాగం వెలకట్టలేనిది. ఈ సందర్భంగా సమాజ హితం కోసం ప్రాణ త్యాగం చేసిన ఆ మహావీరుల త్యాగాన్ని స్మరించుకోవడం మనకు ఎంతో గర్వకారణం వారి యొక్క స్ఫూర్తిని ముందుకు కొనసాగిస్తూ పోలీస్ శాఖ ప్రజలకు సమాజానికి మరిన్ని సేవలను అందిస్తుందని ఈ సందర్భంగా కోరుకుంటున్నానని తెలిపారు.

పలనాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ మాట్లాడుతూ...

21 అక్టోబర్ 1959 న భారత సైన్యం లఢక్ లోని హాట్ స్ప్రింగ్ అనే ప్రాంతంలో చైనా దురాక్రమణ ను కరమ్ సింగ్, డి.ఎస్.పి నాయకత్వంలో సైనికులు సమర్థవంతంగా తిప్పికొట్టిన రోజు ఇది. ఈ సమరంలో కరమ్ సింగ్ తో పాటు 10 మంది భారత సైనికులు అమరులయ్యారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, అక్టోబర్ 21 తేదిన అమర వీరుల సంస్మరణ దినంగా ఈ రోజుని జరుపుకుంటున్నాం. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా ఎంతో మంది సైనికులు మరియు పోలీసులు సంఘవిద్రోహ శక్తులను ఎదుర్కొనే క్రమంలో ప్రాణ త్యాగం చేస్తున్నారు. ఇప్పటివరకు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 26 (వీరిలో 9 మంది పల్నాడు జిల్లా వారు) మంది పోలీసు వారు




వీరమరణం పొందడం జరిగినది. వీరందరికీ మనస్ఫూర్తిగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. వీరమరణం పొందిన పోలీసు వారి యొక్క కుటుంబ సభ్యులను ప్రతి సంవత్సరం పిలిచి వారిని సన్మానించుకుని, వారికి ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చడానికి కృషి చేస్తున్నాము. పోలీస్ అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ స్మరించుకుంటూ వారి యొక్క స్ఫూర్తిని పునికి పుచ్చుకొని భవిష్యత్తులో సమాజానికి ప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి కృషి చేస్తామని పల్నాడు జిల్లా పోలీసు తరఫున తెలుపుకుంటున్నానని అన్నారు.. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ... సరిహద్దుల్లో సైనికులు మరియు దేశంలోనీ పోలీసు వారు నిరంతర కృషి వలననే ప్రజలు నిరంతరం ప్రశాంతంగా ఉంటున్నారు. ఆ విధంగా పోలీసు వారు ప్రజలకు అండగా ఉంటూ కొన్ని దురదృష్టకర సంఘటనలలో సంఘవిద్రోహ శక్తులను అణచే క్రమంలో అసువులు బాసి వీరమరణం పొందారు అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను. వారి ప్రాణత్యాగం వెలకట్టలేనిది. వారి త్యాగస్ఫూర్తి భావితరాలకు



ఆదర్శం అని కొనియాడారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా వీర మరణం పొందిన ఒక ఎస్ఐ మరియు 8 మంది పోలీస్ సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి, వారికి పల్నాడు జిల్లా పోలీస్ శాఖ తరఫున శ్రీ ఎస్పీ మరియు కలెక్టర్ జ్ఞాపికలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్పీ, కలెక్టర్ తో పాటు అదనపు ఎస్పీ జె.వి.సంతోష్ (పరిపాలన విభాగం) ,అదనపు ఎస్పీ క్రైమ్ సి హెచ్. లక్ష్మీపతి, ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ వి.సత్తి రాజు ,సత్తెనపల్లి డీ.ఎస్పీ యం.హనుమంత రావు , మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఎం. వెంకట రమణ , ఎ ఆర్ డి ఎస్ పి మహాత్మా గాంధీ సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీస్ అసోసియేషన్ పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ టి. మాణిక్యాల రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంత లలితమో అంత అనల్పం






కొబ్బరి తోటల్ని, తమలపాకు తీగల్ని, కాలిబాటకి ఇరువైపులా రెల్లుపొదల్లో తేనెపిట్టల రుతాల్ని దాటిబీ నీరెండకి పారదర్శకమైన నదిని ఓ తెరచాప పడవలో దాటుకుని ప్రియ కవిమిత్రుడు గోపిరెడ్డి రామకృష్ణారావు... కొబ్బరి తోటల్ని, తమలపాకు తీగల్ని, కాలిబాటకి ఇరువైపులా రెల్లుపొదల్లో తేనెపిట్టల రుతాల్ని దాటిబీ నీరెండకి పారదర్శకమైన నదిని ఓ తెరచాప పడవలో దాటుకుని ప్రియ కవిమిత్రుడు గోపిరెడ్డి రామకృష్ణారావు (1969%-%2024) కవితల్ని సమీపించేవాడిని నేను. ఒకప్పుడు అది నాకెంతో హృద్యమైన ప్రయాణం. ఆ సాయంత్రాలెంత రమ్యమో అంత అగమ్యగోచరం. ఆయన కవితలెంత లలితమో అంత అనల్పం. రామకృష్ణ స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా తణుకు. తండ్రి మిఠాయి వ్యాపారం చేసేవారు. దుకాణంలో చేదోడుగా ఉన్నప్పుడు పొట్లాలుకట్టే కాగితాల్లో కవిత్వం మీద రామకృష్ణ దృష్టిపడింది. అదిమొదలు కవిత్వాన్ని ఆవాహన చేయడం ఆరంభించారు. తొలినాళ్ళలో హైకూ కవులతో ఎక్కువగా ప్రభావిత మయ్యారు. కొప్పర్తి వెంకటరమణమూర్తి, బి.వి.వి.ప్రసాద్ గార్ల సాంగత్యంలో ఆయన ఆవరణంలోని కాంతి మరింత పరివ్యాప్తం అయింది. 1990 నుంచి 2020 మధ్య నిదానంగా రచన సాగించారు. గోధూళివేళ అదాటున అల్లల్లాడే తూనీగ రెక్కలంత సున్నితత్వంతో హైకూలని సృజించారు. ఇస్మాయిల్ ప్రశంసకు పాత్రులయ్యారు. 2005లో 'వెన్నెలగా వుంది' పేరిట హైకూ సంపుటిని వెలువరించారు. అవిరామ మానవ జాగరణని, చిరంతన విషాదోల్లాసాన్ని వచన కవితలోకి పట్టితెచ్చారు. కవితల్ని ఒక సంపుటిగా చూసుకోవాలని పలుమార్లు ప్రయత్నించారు. అయితే గత ఏడాది అర్ధాంతరంగా మరణించారు. ఈ నేపథ్యంలో రామకృష్ణ వదిలివెళ్ళిన అముద్రిత స్వీయకవితలకి మునుపటి 'వెన్నెలగా వుంది' హైకూలని జతచేయగా 'అదృశ్యానికి ముందు' సంపుటి రూపుదిద్దుకుంది. తెలుగు సాహిత్యంలో విప్లవ, దళిత, స్త్రీవాదధోరణులు వెల్లువలైన కాలంలోనే రామకృష్ణ కవిత్వరచన ప్రారంభమయింది. అయితే ఆయా ఉద్యమకవితలకి తనొక పాఠకుడు మాత్రమే. అప్పటికీ సమాంతరంగా కొనసాగుతున్న 'అస్తిత్వ వాదం' దృక్పథాన్ని ఆయన అనుసరించారు. అధివాస్తవికతవేపు కూడ మొగ్గుచూపారు. లభ్యమైన 31 కవితల్లో అధికభాగం స్వీయానుభూతితో రాసినవి కాగా కొన్ని సహానుభూతితో పలికినవి. అతితక్కువ కవితలు వస్తుగత వ్యక్తీకరణగా అల్లినవి. రామకృష్ణ భావనాప్రపంచం ఎల్లలులేనిది. పచ్చికమైదానం మీంచి కాలిబాటని ప్రశ్నించే తత్వం తనది. కవిత నిర్వహణలో ఏకాగ్రతబీ శైలీపరంగా పరిభాష, ప్రతీకల్లో ప్రత్యేకతబీ అభివ్యక్తిలో సాంద్రత, క్లుప్తతలకు చదువరులు ముగ్ధులవుతారు. బహుశా పూర్వ, సమకాలిక సాహిత్యకారుల్ని అధ్యయనం చేయడంతోనూ, హైకూధ్యానంలోనూ ఈ లక్ష ణాలు అలవరచుకున్నారు. జపనీయ హైకూ కవులతో పాటు టాగోర్, చలం, ఆలూరి బైరాగి, వడ్డెర చండీదాస్, ఇస్మాయిల్, కె.శివారెడ్డి, వాడ్రేవు చినవీరభద్రుడు, గాలి నాసరరెడ్డిగార్ల రచనల్ని అభిమానంతో ఆయన చదవగా నేనెరుగుదును. ఈ సంపుటిలోని 'నేను%-%కాలమూ%-%నీడలూ' కవితలో క్లుప్తత, గాఢతలను ఎంతో సముచితంగా పాటించారు: "మూల వొదిగిపోయిన నాకు/ కాంతిలోకంలో దుమ్ములు రేపుతున్న/ మకరందపు వానలో తడిపి జ్వరం చేస్తావు/ నీలం పూచే రాత్రి పరిమళాన్ని/ స్వర్ణం విచ్చే పగటి నులివెచ్చనిని/ తాపి నీవే నయం చేస్తావు మళ్ళీ/ నీ గాలిమీద ఆరేసుకుంటాను/ తడిసి తడిసి ఏడుస్తూ పిండుకొని." భావగాంభీర్యం నిండిన కవితల్లో 'మిణుగురు కేకలు' ఒకటి: "ప్రాణం గావుకేక గావుకేక ప్రాణంలా/ గుండెలోనే మిగిలిపోతుంది/ ఒక స్వప్నం తైలవర్ణచిత్రంగా కరిగిపోతుంది/ దానిలో మిగిలిన చివురును తింటూ కీచురాయి నేను/ ఒకే ఒక నేను." 'నేనే? నేనే!', 'ఆడుకోవాలనే వుంది' కవితల్లోని ఈ పాదాల్లో కవి దృక్పథం, ఔన్నత్యం స్పష్టంగా వ్యక్తమయింది: "ఎండిన నూతిపక్క చేదలా నేను/ నిజ శూన్యాలకు నిజ దుఃఖాలకు నిజ అన్వేషణలకూ/ వొంటరితనమే సాక్షీభూతంలా నిలుస్తూ/ నేను ఎవరినీ నిందించను/ ఎప్పటికీ ఈ భూగోళాన్ని/ తలక్రిందులుగానే చూడగలనేమో/ నా జన్మ అది/ నేను ప్రశ్నలను ఎవరిని వేయను/ జవాబు చెప్పే పూచీని ఎవరినీ పడమనను/ గబ్బిలం తలక్రిందులుగా వేలాడి చూస్తూనే వుంటుంది." "నేను శత్రువుని ఎక్కడెక్కడో వెతకబోవడం లేదు/ ముఖ్యంగా మీలో/ ఇపుడు నాలోని శత్రువుని వెతికే ఆటను ఆడుతున్నాను/ దయచేసి నన్ను ఆడుకోనివ్వండి." సాధారణంగా నాజూకుదనంతో రాసే రామకృష్ణ సందర్భాన్ని బట్టి తన సంవేదనని తీక్షణంగానూ, వాగ్వేగంతోనూ వెల్లడించారు. సంక్షిప్తకవితల్లాగే నిడివిగల కవితల్లో కూడ 'కవిత్వం' వైపు గురితప్పలేదు. 'ఎలిజీ' కవితలో గమనం చాలా బాగుంటుంది: "ఎర్రకంకర రంగు నిక్కరుతో/ బొత్తాలులేని పెదపెద పూలచొక్కాతో/ తొమ్మిదేళ్ళ పిల్లాడు/ వెన్నెల రాత్రి పల్లెపొలిమేరల్లో/ వొంటరిగా దేనికోసమో ఏడుస్తూ పరితపిస్తూ వుంటాడు నాలో." బాల్య, యవ్వనకాలాల స్మృతులు కవి గుండెమీది పొరలుగా చుట్టుకునే ఉన్నాయి. అది కేవలం జ్ఞాపక పరంపర కాదు. అందుకనే ఈ కవిత్వంలో ఓ పూలచొక్కా కుర్రాడు కల తిరుగుతుంటాడు. అతడే చెలికాళ్ళతో దాగుడుమూతలు ఆడతాడు. వర్తమానంలో యువకుడై ఒక మిణుగురు దేహంతో, అరవలేక కీచురాయి ఆత్మతో రాత్రిరాత్రంతా ప్రపంచపు ముఖమ్మీద తిరుగుతూనే ఉంటాడు. రామకృష్ణ 'హైకూలు' ప్రక్రియాపరమైన నియమ నిబంధనలకు కట్టుబడినవా లేదా అనే అంశాన్ని నేను మూల్యాంకనం చేయను. 1990వ దశకంలో మనకు కొనసాగిన 'హైకూ ఋతువు'లో వీటిని రాశారు. పసి సీతాకోకచిలుక రెక్కలమీద మెలమెల్లగా రంగులు అలంకృతమైనట్టు, అలముకున్న యావత్ పొగమంచు సూక్ష్మాకృతిలో తుహినకణంవలె రూపాంతరం చెందినట్టు, ఆకాశం నుంచి నడిజామున ఓ ఉల్క రెప్పపాటులో నేలరాలిపోయినట్టు, అంతరంగంలోని దురంత దుఃఖమంతా అశ్రుబిందువుగా కళ్ళ లోంచి బయల్పడినట్టు 131 హైకూలను రాసిపెట్టారు. ప్రతి కవిసమయంలోనూ సౌందర్యదృష్టికి ప్రాధాన్యం ఇచ్చినట్టు గానే ప్రాపంచిక వాస్తవికత ఎడల ఎరుకతోనే ఉన్నారు. పూలు, పిచ్చుకలు, తూనీగలు, సీతాకోకచిలుకలు, చంద్రుడు సహా అనాథ బాలుడు కూడ హైకూల్లో ప్రత్యక్షమవుతుంటాడు. 'అస్తిత్వమూ స్వప్నమూ' కవితలో రాశారు: "దేహమంతా పిట్టలు ఎగిరిపోయిన ఖాళీ/ శరీరమంతా మొగ్గలు తుంపేసిన బాధ/ పూలూ పత్రాలూ రాలిపోయిన నైరాశ్యం." అయినప్పటికీ ఒంటరితనపు వ్యథలోంచి మహత్తరమైన జీవనకాంక్షతో చేతులు చాచారు. 'నడుస్తూనే...' కవితలో అంటారు: "నరాల్లో ప్రవహించేది, గుండెల్లో లయించేది/ ఉచ్ఛ్వాసంలో తీసుకునేది, నిశ్వాసంలో జారిపోవాల్సింది/ మనసులో విస్ఫోటించేది ఆగిపోతాయి/ నడుస్తూనే వుంటాను పిట్టల రెట్టల వర్షం కింద/ నడుస్తూనే వుంటాను అడుసు మట్టి దుఃఖం మీద." ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనకంజవేయక జీవనయానం సాగిస్తానని గొంతెత్తారు. అత్యంత సమీపంగా ప్రకృతిని దర్శించటంవల్ల, దైనందిన ఘటనలకి సుదూరంగా జీవితంపట్ల మెలకువతో ఉండటంవల్ల, మీదుమిక్కిలి కవి చేతనాసౌకుమార్యం వల్ల, కవిత్వ రచనని తపస్సమానంగా ఆచరించటం వల్ల ఇటువంటి మేలిమి సృజన సాధ్యమయింది. ఎంతో జాప్యం తర్వాత ఈ కవిత్వం ఈనాటికి వెలువడింది. అంతమాత్రాన తన ప్రాసంగికతని కోల్పోలేదు. సరికదా నేటికీ నవనవంగానే ఉంది. కొబ్బరితోటలు కొబ్బరితోటల్లానే ఉన్నాయి. తేనెపిట్టల కూజితాలకి రెల్లుపొదలు కూడ రెపరెపలాడుతున్నాయి. ఆటుపోట్లతో జీవనది నిరంతరాయంగా ప్రవహిస్తోంది. రేవు దాటించేందుకు పడవ సిద్ధంగానే ఉంది. అయితే అక్కడ కవి అదృశ్యమయ్యారు. ఆయన కవితే మన చెంతకు చేరవచ్చింది. దీనితో రామకృష్ణ తదుపరి జీవితం ఆరంభమయింది.

# ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లపై శీతకన్ను.. కేటాయింపులో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

**7వేల ఎకరాల భూమి సిద్ధం చేసిన గత బీఆర్ఎస్ సర్కారు**

**ప్రభుత్వ వైఖరితో ఆహార శుద్ధి పరిశ్రమకు విఘాతం**

రాష్ట్రంలో ఆహార శుద్ధి పరిశ్రమ భవితవ్యం అగమ్యగోచరంగా తయారైంది. వ్యవసాయం, పరిశ్రమలను అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు డిమాండ్‌ను పెంచాలనే లక్ష్యానికి కాంగ్రెస్ సర్కారు నిర్వాహకంతో తూట్లుపడ్డాయి.రాష్ట్రంలో ఆహార శుద్ధి పరిశ్రమ భవితవ్యం అగమ్యగోచరంగా తయారైంది. వ్యవసాయం, పరిశ్రమలను అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు డిమాండ్‌ను పెంచాలనే లక్ష్యానికి కాంగ్రెస్ సర్కారు నిర్వాహకంతో తూట్లుపడ్డాయి. జిల్లాల వారీగా ఉత్పత్తి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులను ఎక్కడికక్కడే ప్రాసెసింగ్ చేయాలన్న సంకల్పంతో గత కేసీఆర్ ప్రభుత్వం దాదాపు 7 వేల ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని సిద్ధం చేసినా..ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం దాన్ని పట్టించుకోవడం లేదు.గడిచిన ఏడాదిన్నరలోగా ఈ రంగాలను ఆదుకోవడానికి సర్కార్ ఒక్క పైసా విడుదల చేయలేదు. తెలంగాణ ఏర్పాటు తరువాత బీఆర్ఎస్ సర్కారు ప్రణాళికాబద్ధంగా ఒక్కో రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నది. ఇందులో భాగంగా నీటిపారుదల రంగం అభివృద్ధితో వ్యవసాయ దిగుబడులు భారీగా పెరిగాయి. దీంతో జిల్లాలవారీగా ఎక్కడ పండే వ్యవసాయ ఉత్పత్తులను ఇక్కడే ప్రాసెస్‌చేసి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌కు ఎగుమతి చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ మినహా మిగిలిన 9 ఉమ్మడి జిల్లాల్లో ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను ఏర్పాటు చేసింది.భూసేకరణ ద్వారా రైతులను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతో జిల్లాలవారీగా 7,149 ఎకరాల ప్రభుత్వ భూములను గుర్తించి టీజీఐఐసీకి అప్పగించింది. రైస్ మిల్లులు, పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు, మిల్లెట్స్, పంచదార, వంటనూనెలు, పాల ఉత్పత్తులు, వివిధ రకాల పానియాలు ఉత్పత్తిచేసే పరిశ్రమలకు ఈ భూములను




కేటాయించాలని నిర్ణయించారు.

**ప్రభుత్వం నిధులిస్తే అభివృద్ధి చేస్తాం: టీజీఐఐసీ**

కేసీఆర్ ప్రభుత్వ సంకల్పానికి మద్దతుగా పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకువచ్చిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కాంగ్రెస్ సర్కార్ మొండిచెయ్యి చూపించింది. గతంలో టీజీఐఐసీ అభివృద్ధి చేసిన భూములను పరిశ్రమలకు కేటాయించాల్సి ఉండగా, నూతన ప్రభుత్వం రావడంతో వారి ఆశలపై నీళ్లు చల్లారు. ఆహార శుద్ధి పరిశ్రమ కోసం గుర్తించినభూములు అలాగే ఉండిపోయాయి. ప్రభుత్వం నుంచి ఉలుకూ పలుకూ తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు నిధులిస్తే తాము పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. భూములను అభివృద్ధిచేస్తే పరిశ్రమల ఏర్పాటుకు చాలామంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వం మాత్రం ఆ దిశగా దృష్టి పెట్టడంలేదు

# త్రైమాసిక ఆర్థిక ఫలితాలపై ఆధారం స్టాక్ మార్కెట్లలో నష్టాలు కొనసాగుతున్నాయి.



దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితుల నడుమ పెట్టుబడుల ఉపసంహరణలకే మదుపరులు ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్సేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 932.42 పాయింట్లు లేదా 1.11 శాతం పడిపోయి 82,500.47 వద్ద స్థిరపడింది.

**మార్కెట్ పల్స్‌**

స్టాక్ మార్కెట్లలో నష్టాలు కొనసాగుతున్నాయి. దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితుల నడుమ పెట్టుబడుల ఉపసంహరణలకే మదుపరులు ప్రాధా

న్యతనిస్తున్నారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్సేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 932.42 పాయింట్లు లేదా 1.11 శాతం పడిపోయి 82,500.47 వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ సూచీ నిఫ్టీ 311.15 పాయింట్లు లేదా 1.22 శాతం కోల్పోయి 25,149.85 దగ్గర ముగిసింది. కాగా, ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి త్రైమాసికానికి (ఏప్రిల్-జూన్)గాను కార్పొరేట్ కంపెనీలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు ఈ వారం మార్కెట్లను అధికంగా ప్రభావితం చేస్తాయని చెప్పవచ్చు.బడా సంస్థలు లాభాలను అందుకున్నా.. నష్టాలను మూటగట్టుకున్నా.. సూచీలు కూడా అందుకు తగ్గట్టే స్పందిస్తాయన్న అభిప్రాయాల్ని మెజారిటీ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఐటీ, బ్యాంకింగ్, ఆటో షేర్లు ఆటుపోట్లకు గురికావచ్చు. ఇక ఎప్పట్లాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ సంస్థాగత మదుపరుల (ఎఫ్ఐఐ) పెట్టుబడులు, దేశీయ మార్కెట్లను నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 24,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. కానీ సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,400-25,600 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

**గమనిక..**

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్

# వైజాగ్‌లో వొడా ఐడియా 5జీ సేవలు




నిధులు లేక సతమతమవుతున్న ప్రముఖ టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా దేశవ్యాప్తంగా 5జీ సేవలు అందించడానికి సిద్ధమైంది. నిధులు లేక సతమతమవుతున్న ప్రముఖ టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా దేశవ్యాప్తంగా 5జీ సేవలు అందించడానికి సిద్ధమైంది. ఇప్పటికే మెట్రో నగరాల్లో ఈ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిన సంస్థ..తాజాగా మరో 23 నగరాల్లో ఈ సేవలను స్టార్ట్ చేసింది. వీటిలో వైజాగ్‌తోపాటు అహ్మదాబాద్, ఆగ్రా, ఔరంగాబాద్, కొచ్చి, ఇండోర్, జైపూర్, కోల్‌కతా, లఖ్నో, మధురై, మలప్పురం, మీరట్, నాగపూర్, నాసిక్, పుణె, రాజ్‌కోట్, సోన్‌పేట్, సూరత్, త్రివేంద్రం, వడొదరలలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపింది. ఇప్పటికే సంస్థ ముంబై, ఢిల్లీ-ఎన్‌సీఆర్, బెంగళూరు, చండీఘడ్, పాట్నాలలో సంస్థ 5జీ సేవలను ప్రారంభించింది.ఇచిన్న మొత్తాలపై కేంద్ర ప్రభుత్వం మరోసారి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను పీపీఎఫ్, ఎన్ఎస్ఈల వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగించడానికి సర్కార్ మొగ్గుచూపింది. దీంతో వరుసగా ఆరు త్రైమాసికాలుగా వడ్డీరేట్లను ముట్టుకోకపోవడం విశేషం. జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ఈ వడ్డీరేట్లు వర్తించనున్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. సుఖణ్య సమృద్ధి స్కీంపై 8.2 శాతం వడ్డీని, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌పై 7.1 శాతం, పోస్టాఫీస్ సేవింగ్ డిపాజిట్ స్కీంపై 4 శాతం, కిసాన్ వికాస్ పత్రాలపై 7.5 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది.

# పాన్ కార్డ్ నుంచి రైలు టికెట్ వరకు.. జులై ఒకటి నుంచి మారనున్న రూల్స్ ఇవే..!




ఈ ఆర్థిక సంవత్సరంలో మరో మాసం ముగిసింది. రేపటి నుంచి జులై ప్రారంభం కానున్నది. అయితే, జులై ఒకటి నుంచి పలు కీలక రూల్స్ మాఈ ఆర్థిక సంవత్సరంలో మరో మాసం ముగిసింది. రేపటి నుంచి జులై ప్రారంభం కానున్నది. అయితే, జులై ఒకటి నుంచి పలు కీలక రూల్స్ మారబోతున్నాయి. ఇవి సామాన్యుల దైనందిన జీవితం, ఖర్చులపై ప్రత్యక్షంగా ప్రభావం చూపనున్నది. ఇందులో పాన్‌కార్డ్ నుంచి బ్యాంకింగ్, రైల్వే టికెట్ బుకింగ్, గ్యాస్ సిలిండర్ ధర, క్రెడిట్ కార్డుల వరకు రూల్స్ ఉన్నాయి. ఈ కొత్త నిబంధనలు అమలులోకి వస్తే మీ జేబులపై భారం పడొచ్చు. కొన్ని సందర్భాల్లోనూ ఊరట కలిగించే అవకాశాలున్నాయి. అయితే, జులై ఒకటి నుంచి మారనున్న రూల్స్ ఏంటో ఓసారి చూద్దాం..!

**పెరగనున్న రైలు టికెట్ చార్జీలు..**

జులై ఒకటి నుంచి రైలు టికెట్ చార్జీలు పెరగనున్నాయి. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఏసీ, నాన్ ఏసీ క్లాస్ చార్జీలను పెంచేందుకు రైల్వేమంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తున్నది. నాన్ ఏసీ (స్లీపర్, సెకండ్ సీటింగ్) కేటగిరిల్లో టికెట్‌పై కిలోమీటర్‌కు ఒక పైసా, థర్డ్ ఏసీ నుంచి ఫస్ట్ ఏసీ వరకు అన్ని క్లాస్‌లలో కిలోమీటర్‌కు 2 పైసలు పెరుగనున్నది. 500 కిలోమీటర్ల వరకు ప్రయాణానికి సెకండ్ క్లాస్ రైలు టికెట్ల ధరలు, ఎంఎస్‌టీలో ఎలాంటి మార్పులు ఉండవు. కానీ, 500 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే.. ఆ ప్రయాణికులు ప్రతి కిలోమీటర్‌కు అర పైసా చెల్లించాల్సి ఉంటుంది.

**తత్కాల్ టికెట్ల బుకింగ్ ఇక కఠినం..**

రైల్వేశాఖ జులై ఒకటి నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్‌ను కఠిన తరం చేసింది. ఇకపై తత్కాల్ టికెట్లు ఐఆర్‌సీటీసీ అకౌంట్‌తో ఆధార్ లింక్ చేసిన ప్రయాణికులకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. జులై ఒకటి నుంచి ఓటీపీ ఆధారిత అథంటికేషన్ తప్పనిసరి చేసింది. దాంతో ఆధార్ అకౌంట్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. తత్కాల్ బుకింగ్ ప్రారంభమైన మొదటి అరగంటలో రైల్వే ఏజెంట్లు బుకింగ్ చేసేందుకు అనుమతి ఉండదు. ఏజెంట్లు పెద్ద ఎత్తున టికెట్లను బుక్ చేస్తున్నారని విమర్శల నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ ఈ నిర్ణయం తీసుకున్నది. దాంతో ప్రయాణికులకు ఊరట కలుగనున్నది.

**పాన్‌కార్డు రూల్స్‌లో మార్పులు..**

పాన్ కార్డుల రూల్స్ సైతం మారబోతోన్నాయి. జులై ఒకటి నుంచి కొత్త పాన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో ఆధార్ కార్డు కాపీని అందించడం తప్పనిసరి. సీబీడీటీ ఆధార్‌ను తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకున్నది. మీకు ఇప్పటికే పాన్, ఆధార్ కార్డు ఉంటే.. వాటిని లింక్ చేయడం తప్పనిసరి. ఈ రెండింటిని అనుసంధానించేందుకు ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు అనుమతి ఇచ్చింది.

**క్రెడిట్ కార్డ్ బిల్లుల చెల్లింపు కోసం కొత్త వ్యవస్థ**

అన్ని రకాల క్రెడిట్ కార్డుల బిల్లుల చెల్లింపు కోసం కొత్త వ్యవస్థ అందుబాటులోకి రాబోతున్నది. భారత్ బిల్ చెల్లింపు వ్యవస్థ (%దీదీూా%) వ్యవస్థ ద్వారానే అన్ని క్రెడిట్ కార్డ్ బిల్లులను చెల్లించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశించింది. ఈ నిర్ణయంతో బిల్ డెస్క్, ఫోన్‌పే, క్రెడ్ వంటి యాప్‌లను ప్రభావితం చేసే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఎనిమిది బ్యాంకులు మాత్రమే బీబీపీఎస్ సౌకర్యాన్ని ప్రారంభించాయి.

# కొటక్ మహీంద్రా ప్రాఫిట్ డౌన్




కొటక్ మహీంద్రా బ్యాంక్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,472 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది.ముంబై, జూలై 26: కొటక్ మహీంద్రా బ్యాంక్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,472 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది నమోదైన రూ.7,448 కోట్లతో పోలిస్తే భారీగా తగ్గింది.రిటైల్ కమర్షియల్ వాహనాలకు ఇచ్చిన రుణాలు మొండి బకాయిల జాబితాలోకి చేరడం వల్లనే లాభాల్లో భారీ గండిపడిందని పేర్కొంది. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ రూ.1,200 కోట్ల నిధులను కేటాయించింది.

# ఐపీవోకి నెఫ్రోప్లస్!




ఆసియాలోనే అతిపెద్ద డయాలిసిస్ సేవల సంస్థ నెఫ్రోప్లస్ బ్రాండ్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నెఫ్రోకేర్ హెల్త్ సర్వీసెస్..పబ్లిక్ ఇష్యూకి(ఐపీవో)కి సంబంధించి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది. హైదరాబాద్, జూలై 26: ఆసియాలోనే అతిపెద్ద డయాలిసిస్ సేవల సంస్థ నెఫ్రోప్లస్ బ్రాండ్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నెఫ్రోకేర్ హెల్త్ సర్వీసెస్..పబ్లిక్ ఇష్యూకి(ఐపీవో)కి సంబంధించి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది. ప్రమోటర్లు, వాటాదారులకు చెందిన 1.27 కోట్ల షేర్లను బహిరంగ మార్కెట్లో విక్రయించడం ద్వారా రూ.353.4 కోట్ల వరకు నిధులు సమీకరించాలని యోచిస్తున్నది. ఇలా సేకరించిన నిధుల్లో రూ.129 కోట్లను నూతన డయాలిసిస్ క్లినిక్‌లను తెరువడానికి, మరో రూ.136 కోట్లను రుణాలను తీర్చడానికి వినియోగించనున్నది

# పియాజియో ఈ-ఆటో




మూడు చక్రాల వాహన తయారీ సంస్థ పియాజియో..దేశీయ మార్కెట్లోకి సరికొత్త ఈ-ఆటోను అందుబాటులోకి తీసుకొచ్చింది. రెండు రకాల్లో లభించనున్న ఈ వాహనం ప్రారంభ ధర రూ.3. 30 లక్షలు కాగా, గరిష్ఠంగా రూ.3. 88 లక్షలుగా నిర్ణయించింది. ప్రారంభ ధర రూ.3.30 లక్షలుమూడు చక్రాల వాహన తయారీ సంస్థ పియాజియో..దేశీయ మార్కెట్లోకి సరికొత్త ఈ-ఆటోను అందుబాటులోకి తీసుకొచ్చింది. రెండు రకాల్లో లభించనున్న ఈ వాహనం ప్రారంభ ధర రూ.3. 30 లక్షలు కాగా, గరిష్ఠంగా రూ.3. 88 లక్షలుగా నిర్ణయించింది. దీంట్లో 7.5 కిలోవాట్ల బ్యాటరీతో తయారైన యాప్ ఈ-సిటీ ఎఫ్ఎక్స్ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 174 కిలోమీటర్లు ప్రయాణించనుండగా, అలాగే యాప్ ఈ-సిటీ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 236 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ సందర్భంగా కంపెనీ చైర్మన్ డియాగో గ్రాఫీ మాట్లాడుతూ.. కొత్తదనం కోరుతున్న వారికి ఈ ఆటో సరైనదని, దీనిపై ఐదేండ్లు లేదా 2.25 లక్షల కిలోమీటర్ల వరకు వ్యారెంటీ కల్పిస్తున్నట్టు చెప్పారు

# టెక్స్‌టైల్‌రంగంలో పెట్టుబడులు పెట్టండి



ఇతర రాష్ట్రాలతో పోలిస్తే టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం సచివాలయంలో తైవాన్ టెక్స్‌టైల్ ఫెడరేషన్ (టీటీఎఫ్) అధ్యక్షుడు జస్టిన్ వాంగ్ నేతృత్వంలో 11 మంది ప్రతినిధుల బృందం మంత్రిని కలిశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వల్పకాలంలోనే టెక్స్‌టైల్ రంగంలో ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎదిగిందని, రాష్ట్ర పారిశ్రామిక జీఎస్‌వీఏ 2024-25లో రూ.2.77 లక్షల కోట్లుగా ఉందని చెప్పారు. ఇందులో టెక్స్‌టైల్ రంగం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు

# అపాచీ ఆర్‌టీఆర్ 160 మాడల్.. ధర రూ.1.34 లక్షలు



టీవీఎస్ మరో స్పోర్ట్స్ బైకును దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. అపాచీ బ్రాండ్‌లోనే ఆర్‌టీఆర్ 160 పేరుతో ఈ నయా మాడల్‌ను తీసుకొచ్చింది. టీవీఎస్ మరో స్పోర్ట్స్ బైకును దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. అపాచీ బ్రాండ్‌లోనే ఆర్‌టీఆర్ 160 పేరుతో ఈ నయా మాడల్‌ను తీసుకొచ్చింది. ఈ బైకు ప్రారంభ ధర రూ.1.34 లక్షలుగా నిర్ణయించింది. రెండు రంగుల్లో లభించనున్న ఈ బైకు గతేడాది అందుబాటలోకి తీసుకొచ్చిన టాప్-ఎండ్ మాడల్ కంటే రూ.4 వేలు అధికం. డ్యూయల్-చానెల్ ఏబీఎస్ సిస్టమ్‌తో ఆధునీకరించిన తొలి బైకు ఇదే . 159.7 సీసీ ఇంజిన్‌తో తయారైన ఈ బైకు 16.04 పీఎస్‌ల శక్తిని, 5 స్పీడ్ గేర్‌బాక్స్, బ్లూటూత్ కనెక్టివిటీ, నావిగేషన్ సిస్టమ్‌తో అనుసంధానం చేసుకునే విధంగా డిజైన్ చేసినట్టు టీవీఎస్ మోటర్ బిజినెస్ హెడ్ విమల్ సౌంబ్లీ తెలిపారు

## ఉద్యోగ కల్పనలో దూసుకుపోతున్న ఎలక్ట్రానిక్స్ వచ్చే మూడేండ్లలో కోటి ఉద్యోగాలు



ఉద్యోగ కల్పనలో ఎలక్ట్రానిక్స్ రంగం దూసుకుపోతున్నది. వచ్చే మూడేండ్లలో ఈ రంగంలో 1.2 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని టీమ్‌లీజ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. వీరిలో 30 లక్షల మంది ప్రత్యక్షంగాను, మరో 90 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని పేర్కొంది. ప్రత్యక్షంగా ఉపాధి లభించనున్నవారిలో 10 లక్షల మంది ఇంజినీర్లు, 20 లక్షల మంది ఐటీఐ ప్రొఫెషనల్స్, 2 లక్షల మంది కృత్రిమ మేధస్సు, మెషిన్‌లెర్నింగ్, డాటా సైన్సెస్, నాన్-టెక్నికల్ విభాగానికి చెందిన 90 లక్షల మందికి ఉపాధి లభించనున్నది.

**ఇంకా చదవల్సిన వార్తలు**

**రిలయన్స్ చేతికి కార్కినోస్**

దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థయైన ఆర్ఎస్‌బీవీఎల్ ..హెల్త్‌కేర్ టెక్నాలజీ సేవలను మరింత విస్తరించడంలో భాగంగా కార్కినోస్‌ను కొనుగోలు చేసింది. ఒప్పందం విలువ రూ.375 కోట్లు. జూలై 24, 2020లో ప్రారంభమైన కార్కినోస్..హెల్త్‌కేర్ టెక్నాలజీ సేవల్లో భాగంగా రోగ నిర్ధారణ, నిర్వహణ, అలాగే క్యాన్సర్‌ను ముందుగా గుర్తించే టెక్నాలజీ సేవలను అందిస్తున్నది. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను సంస్థ టర్నోవర్ రూ.22 కోట్లుగా ఉన్నది. ప్రస్తుతం సంస్థ దేశవ్యాప్తంగా 60 ఆసుపత్రులతో ఒప్పందం కుదుర్చుకొని వైద్య సేవలు అందిస్తున్నది.

## టెలికం సంస్థలకు ఇక్కట్లే టారీఫ్‌ల పెంపుతో కొత్త ఏడాదిలో సవాళ్లే !

**శాట్కామ్ సర్వీసెస్‌తో ధరల యుద్ధానికి అవకాశం**

దేశీయ ప్రైవేట్ టెలికం సంస్థలకు కొత్త ఏడాదిలో ప్రధానంగా రెండు సవాళ్లు ఎదురుకావచ్చన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ ఏడాది ఆయా టెలికం కంపెనీలు టారీఫ్‌లను పెంచిన విషయం తెలిసిందే. అయితే ఇది రివర్స్ ఫైర్ అయిందన్న సంకేతాలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రధాన టెలికం సంస్థల నుంచి కస్టమర్లు ఇతర సంస్థల్లోకి మారిపోతున్నారు. దీంతో వచ్చే ఏడాదీ ఈ జంపింగ్‌లుంటాయని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిజానికి ఇప్పటికే రిచార్జ్ ప్లాన్ల ధరలు తారాస్థాయికి చేరాయి. అయినప్పటికీ ఖర్చులు పెరిగాయన్న కారణాలతో టెలికం ఆపరేటర్లు ధరల భారాన్ని కస్టమర్లపై మోపుతూనే ఉన్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మధ్యలో ధరలు మరింత పెరగడంతో సబ్‌స్క్రైబర్ల సంఖ్య పెద్ద ఎత్తునే పడిపోయింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో చార్జీలు 10 నుంచి 26 శాతం మేర పెరిగాయి. దీంతో ఆయా సంస్థలు 2.6 కోట్ల కస్టమర్లను కోల్పోయాయని అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. మరోవైపు దాదాపు 68 లక్షల కస్టమర్లు ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ కనెక్షన్‌ను తీసుకున్నట్టు తేలింది. ఇప్పటికీ బీఎస్ఎన్ఎల్ 3జీ సర్వీసులనే ఇస్తుండగా, 4జీ సేవల విస్తరణ పనుల్లో ఉండటం గమనార్హం. అయినప్పటికీ కొత్త కస్టమర్లు వస్తున్నారంటే ధరల భారం ఏ స్థాయిలో ప్రైవేట్ కంపెనీలకు ప్రతికూలంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.



**శాట్కామ్‌ల ఎంట్రీతో..**

వచ్చే ఏడాది శాటిలైట్ ఆధారిత సేవల సంస్థలతోనూ టెలికం కంపెనీలకు మార్కెట్‌లో భారీగానే పోటీ ఉండొచ్చన్న అంచనాలున్నాయి. ప్రధానంగా ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ రాకతో ప్రస్తుతం టెలికం సంస్థలకు పెద్ద ఎత్తున ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న డాటా వ్యాపారానికి ఎదురుదెబ్బేనన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. శాట్కామ్ సర్వీసులతో ధరల యుద్ధానికి వీలుందని, డాటా ధరలు ఇంకా పడిపోవచ్చని చెప్తున్నారు. ఇదే గనుక జరిగితే ప్రైవేట్ రంగ టెలికం సంస్థలకు నష్టాలే. 5జీ సేవలను దేశవ్యాప్తంగా విస్తరిస్తూపోతున్న టెల్కోలు.. అందుకోసం రూ.70వేల కోట్లదాకా పెట్టుబడులు పెట్టాయి.

## ఫండ్లలో మహిళా ఇన్వెస్టర్ల జోరు ఏడాదిలో రెండున్నర రెట్లు పెరిగిన సంఖ్య



దేశీయ మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీలో మహిళా పెట్టుబడిదారులు భారీగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరంలో చిన్న, మధ్యస్థాయి నగరాల నుంచి అత్యధిక మంది మహిళలు ఫండ్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారని, గడిచిన ఏడాదికాలంలో వీరి సంఖ్య రెండున్నర రెట్లు పెరిగినట్లు ఆన్‌లైన్ బ్రోకరేజ్ సంస్థ గ్రోవ్ తెలిపింది. మహిళల్లో ఆర్థిక స్వావలంభన పెరుగుతున్నదని, ముఖ్యంగా పట్టణ, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలతోపాటు చిన్న స్థాయి నగరాల్లో సైతం 140 శాతం పెరిగిందని, దీంతో వీరు ఈక్విటీ మార్కెట్లతోపాటు ఎంఎఫ్ మార్కెట్లలో విరివిగా పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించింది. మిగతా రంగాలకు దూరంగా ఉంటున్న మహిళలు..ఈక్విటీ, ఫండ్లలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నట్లు, ఈ ఏడాది కోటి మందికి పైకి చేరుకున్నారని గ్రోవ్ కో-ఫౌండర్, సీఈవో లలిత్ కేశ్రా తెలిపారు. గడిచిన ఏడాదికాలంలో మెట్రో, టైర్-1,2,3 నగరాల్లో ఫండ్లలో పెట్టుబడులు పెట్టే మహిళలు 100 శాతం చొప్పున పెరిగారు. నగరాల వారీగా చూస్తే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, పూణె, లక్నో, అహ్మదాబాద్, జైపూర్ వంటి మెట్రో నగరాల నుంచి అత్యధిక మంది మహిళలు మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేశారు. అలాగే పురుషుల కంటే సిప్‌లలో మహిళలు అత్యధికంగా పెట్టుబడులు పెట్టడం విశేషం. ఈ ఏడాది మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ ఏయూఎం రూ.17 లక్షల కోట్ల మేర పెరిగిందని ఆంఫీ తెలిపింది. డిసెంబర్ 2023లో రూ.50.79 లక్షల కోట్లుగా ఉన్న ఫండ్ ఆస్తుల విలువ ప్రస్తుతం రూ.68 లక్షల కోట్లకు చేరుకున్నది. అలాగే గత నెలలో దేశీయ స్టాక్ మార్కెట్లో కొత్తగా 42.76 లక్షల మంది చేరారు. అలాగే గడిచిన నాలుగేండ్లుగా ప్రతియేటా 3 కోట్ల డీమ్యాట్ ఖాతాలు ప్రారంభిస్తున్నారు.

## అదిరిపోయే లుక్‌లో మారుతి కొత్త కార్లు 2025లో వచ్చేస్తున్నాయి



**2025లో నాలుగు కార్లను విడుదల చేయనున్న సంస్థ**

కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నది. ఇప్పటికే కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్న సంస్థ..కొత్త ఏడాదిలో నయా మాడళ్లను విడుదల చేయబోతున్నది. ఢిల్లీ వేదికగా జరగనున్న వాహన పండుగలో ఈ కొత్త మాడళ్లను ప్రదర్శిస్తున్నది. వీటిలో తొలి ఎలక్ట్రిక్ వాహనంతోపాటు మూడు ఎస్‌యూవీ మాడళ్లు ఉన్నాయి.

**వీటి వివరాలు..**

మారుతి ఈ-విటారా:దేశీయంగా ఈవీ కార్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని మారుతి కూడా ఈ మాడళ్లను విడుదల చేయడానికి సిద్ధమైంది. వచ్చే నెలలో 17 నుంచి 22 వరకు ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో తన తొలి ఈ-విటారాను ప్రదర్శించబోతున్నట్లు తెలుస్తున్నది. 49 కిలోవాట్లు, 61 కిలోవాట్లా బ్యాటరీ సామర్థ్యంతో రూపొందించిన ఈ కారు ధర రూ.22 లక్షల స్థాయిలో ఉంటుందని అంచనా. సింగిల్ చార్జింగ్‌తో 550 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 10.25 ఇంచుల టచ్‌స్క్రీన్ ఇన్ఫోసిస్టమ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, 360-డిగ్రీల కెమెరా వంటి ఫీచర్స్ ఉన్నాయి.

**నయా గ్రాండ్ విటారా**

కాంప్యాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయడానికి నయా గ్రాండ్ విటారాను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. వచ్చే ఏడాది జూన్‌లో ప్రవేశపెట్టనున్న ఈ కారును సరికొత్తగా తీర్చిదిద్దినట్లు,ముఖ్యంగా ఇంటీరియర్ డిజైనింగ్, డ్యాష్‌బోర్డ్, ఐదు-ఏడుగురు కూర్చోవడానికి విధంగా డిజైన్ చేసింది.

**కొత్త బాలెనో**

ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ బాలెనోను మరింత ఆధునీకరించి విడుదల చేయడానికి సిద్ధమైంది మారుతి. మార్చి నెలలో అందుబాటులోకి రానున్న ఈ కారులో అతిపెద్ద టచ్‌స్క్రీన్, ఫుల్ డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే,సింగిల్-ప్యాన్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఫోన్ చార్జర్, టైర్-ప్రెషర్ మానటరింగ్ సిస్టమ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో తీర్చిదిద్దింది.

**అప్‌గ్రేడ్ బ్రెజ్జా**

మూడేండ్ల క్రితం అందుబాటులోకి తీసుకొచ్చిన బ్రెజ్జాను మళ్లీ ఆధునీకరించి మార్కెట్లో విడుదల చేయబోతున్నది సంస్థ. స్కోడా కైలాక్, కియా సైరోస్‌ల నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడానికి ఈ నయా మాడల్‌ను తెస్తున్నది.

## మూడేండ్లలో 1.2 కోట్ల ఎలక్ట్రానిక్స్ కొలువులు తేల్చేసిన టీం లీజ్



వచ్చే మూడేండ్లలో (2027 నాటికి) దేశంలో ఎలక్ట్రానిక్ రంగంలో 1.2 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని ఓ అధ్యయనం తెలిపింది. అందులో 30 లక్షలు ప్రత్యక్షంగా, 90 లక్షల ఉద్యోగాలు పరోక్షంగా లభిస్తాయని టీం లీజ్ డిగ్రీ అప్రంటిస్ షిప్ నివేదిక పేర్కొంది. ప్రత్యక్ష ఉద్యోగ నియామకాల్లో సుమారు పది లక్షల మంది ఇంజినీర్లు, 20 లక్షల మంది ఐటీఐ సర్టిఫైడ్ నిపుణులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ రంగాల్లో నైపుణ్యం కలిగిన వారు రెండు లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. నాన్ టెక్నికల్ ఉద్యోగాల్లో 90 లక్షల మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని, తద్వారా దేశ ఆర్థిక వృద్ధికి తోడ్పాటునిస్తుందని టీం లీజ్ డిగ్రీ అప్రంటిస్ షిప్ నివేదిక పేర్కొంది. 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల విలువ గల ఉత్పత్తులను తయారు చేయాలని ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేదించాలని వచ్చే ఐదేండ్లలో ఎలక్ట్రానిక్స్ రంగం ఐదు రెట్లు తప్పనిసరిగా వృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. తద్వారా 400 బిలియన్ డాలర్ల విలువ గల ఉత్పత్తుల తయారీకి గల గ్యాప్ భర్తీ అవుతుందని అంచనా వేసింది. ప్రస్తుతం 101 బిలియన్ డాలర్ల విలువ గల మొబైల్ ఫోన్లు 43 శాతం, 12 శాతం చొప్పున కన్జూమర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్, 11 శాతం ఎలక్ట్రానిక్ కాంపొనెంట్స్ తయారు చేస్తోంది ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ. వీటితోపాటు 8 శాతం ఆటో ఎలక్ట్రానిక్స్, మూడు శాతం ఎల్ఈడీ లైటింగ్, ఒక శాతం వేరబుల్స్ అండ్ ఇయరబుల్స్, ఒకశాతం పీసీబీఏస్ తయారు చేయాల్సి ఉంటుంది. త్వరితగతిన భారత్ ఎలక్ట్రానిక్ రంగం గ్లోబల్ ఎలక్ట్రానిక్ హబ్ గా అవతరిస్తోంది. గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ లో భారత్ వాటా 3.3 శాతం కాగా, విదేశాలకు 2022-23లో భారత్ వాణిజ్య ఎగుమతుల్లో 5.3 శాతం ఎలక్ట్రానిక్ ఉత్పత్తులేనని టీం లీజ్ డిగ్రీ అప్రెంటిస్ షిప్ చీఫ్ స్ట్రాటర్జీ ఆఫీసర్ సుమిత్ కుమార్ తెలిపారు.

## ఇన్వెస్టర్లకు లాభాల పంట బంగారం గోల్డ్ అండ్ సిల్వర్ ఈటీఎఫ్స్‌పై రిటర్న్స్ ఎంతో తెలుసా

బంగారం అన్నా, బంగారం ఆభరణాలు అన్నా, వెండి అన్నా భారతీయులకు ఎంతో ఇష్టం. పండుగలు, కుటుంబ వేడుకలు, ఇతర పర్వదినాల సందర్భంగా భారతీయ మహిళలు బంగారం కొనుగోలుకు మొగ్గుచూపుతుంటారు. వీలు కాకుంటే ఉన్న బంగారం ఆభరణాలే ధరించడానికి ఉత్సుకత ప్రదర్శిస్తుంటారు. రోజురోజుకు ద్రవ్యోల్బణం పెరిగిపోతున్న నేపథ్యంలో పెట్టుబడులకు ప్రత్యామ్నాయ మార్గంగా కూడా బంగారం నిలుస్తోంది. ఈ ఏడాది జనవరి ఒకటో తేదీన తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.63,870 పలికింది. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లిలో తులం బంగారం ధర రూ.79,200లకు చేరుకుంది. అంటే దాదాపు 24 శాతం బంగారం ధర పెరిగింది. ఇక కిలో వెండి ధర జనవరి ఒకటో తేదీన రూ.80 వేల వద్ద తచ్చాడితే శుక్రవారం రూ. 91,700 పలుకుతోంది. అంటే వెండి కొనుగోళ్లపై 16 శాతం రిటర్న్స్ లభిస్తున్నాయన్న మాట

**గోల్డ్ అండ్ సిల్వర్ ఈటీఎఫ్స్‌పై 20 శాతం రిటర్న్స్**

బంగారం దిగుమతులను నిరుత్సాహ పర్చడానికి కేంద్రం ఈటీఎఫ్ లు తీసుకొచ్చింది. ఫిజికల్ బంగారంతోపాటు డిజిటల్ బంగారంగా భావించే గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులపై ఇన్వెస్టర్లకు ఈ ఏడాది దాదాపు 20 శాతం రిటర్న్స్ అందించాయి. ఇక వెండి ఈటీఎఫ్స్ మీద 19.66 శాతం రిటర్న్స్ లభించాయి. వివిధ బ్యాంకులు, సంస్థలు నిర్వహించిన ఈ ఈటీఎఫ్ ఫండ్స్ 31 వరకూ ఉన్నాయి. గోల్డ్ ఈటీఎఫ్స్‌ల్లో అత్యధికంగా హెచ్డీఎఫ్సీ గోల్డ్ ఈటీఎఫ్ నుంచి 20.30 శాతం రిటర్న్స్ వస్తే, ఇన్వెస్కో ఇండియా గోల్డ్ ఈటీఎఫ్ 20.29 శాతం లాభాలు గడించి పెట్టింది. ఎస్బీఐ గోల్డ్ ఈటీఎఫ్ 19.94 శాతం, యాక్సిస్ గోల్డ్ ఈటీఎఫ్ కనిష్టంగా 19.66 శాతం రిటర్న్స్ మాత్రమే ఇన్వెస్టర్లకు అందించింది. ఇక 17 సిల్వర్ ఈటీఎఫ్ ల్లోనూ హెచ్డీఎఫ్సీ సిల్వర్ ఈటీఎఫ్ మొదటి వరుసలో నిలిచింది. హెచ్డీఎఫ్సీ సిల్వర్ ఈటీఎఫ్ లో పెట్టుబడులపై అత్యధికంగా 22.02 శాతం, నిప్పన్ ఇండియా సిల్వర్ ఈటీఎఫ్ 20.33 శాతం, యూటీఐ సిల్వర్ ఈటీఎఫ్ 18.46 శాతం రిటర్న్స్ అందించాయి. జాతీయంగా, అంతర్జాతీయంగా బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరల పెరుగుదలకు అనుగుణంగా ఈటీఎఫ్ విలువ కూడా పెరుగుతుంది.2023లో గోల్డ్ ఈటీఎఫ్ లు సరాసరి 13 శాతం రిటర్న్స్ అందిస్తే, సిల్వర్ ఈటీఎఫ్ ల నుంచి ఇన్వెస్టర్లు 4.17 శాతం లాభాలు సంపాదించారు.



## జనవరి 6న భారత్ మార్కెట్లో రెడ్‌మీ 14సీ 5జీ ఆవిష్కరణ ఇవీ స్పెషిఫికేషన్స్



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రెడ్‌మీ తన రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్‌ను భారత్ తోపాటు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరించేందుకు ముహూర్తం ఖరారు చేసింది. 2025 జనవరి ఆరో తేదీన భారత్ మార్కెట్లో ఆవిష్కరిస్తారు. రెడ్‌మీ 14 ఆర్ 5జీ ఫోన్‌ను పోలి ఉండే రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్‌లో లార్జ్, సెంటర్డ్ సర్క్యులర్ రేర్ కమెరా మాడ్యూల్ ఉంటుంది. ఏఐ బ్యాక్డ్ 50-మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా సెన్సర్ తోపాటు డ్యుయల్ రేర్ కెమెరా సెటప్, ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్ ఉంటాయి. రెడ్‌మీ కంపెనీ వెబ్‌సైట్‌తోపాటు అమెజాన్‌లో ఈ ఫోన్ లభ్యం అవుతుంది. రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ బ్లాక్, బ్లూ, పర్పుల్ కలర్ ఆప్షన్లలో లభిస్తుందని భావిస్తున్నారు. సెక్యూరిటీ కోసం ఫింగర్ ప్రింట్ సెన్సర్ కూడా ఉంటుంది. 6.88 అంగుళాల ఎల్‌సీడీ ప్యానెల్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 ప్రాసెసర్ తో వస్తుంది. 18 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హైపర్ ఓఎస్ పై పని చేస్తుంది. 50-మెగా పిక్సెల్ మెయిన్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 5-మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి. ఈ ఫోన్ రూ.12 వేల లోపు ధరకే లభిస్తుందని భావిస్తున్నారు. ఇంకా రెడ్‌మీ తన రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ ధర వివరాలు వెల్లడించలేదు.

## బ్యాంకింగ్, ఆటో షేర్ల దన్ను



బెంచ్‌మార్క్ ఇండెక్స్‌లైన బీఎసఈ సెన్సెక్స్, ఎన్ఎసఈ నిఫ్టీ శుక్రవారం బ్యాంకింగ్, ఆటోమొబైల్ షేర్ల దన్నుతో లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 226.59 పాయింట్ల లాభంతో 78,699.07 పాయింట్ల వద్ద ముగియగా నిఫ్టీ 63.20 పాయింట్లు లాభపడి 23,813.40 పాయింట్ల వద్ద క్లోజైంది. వారం మొత్తానికి చూస్తే సెన్సెక్స్ 657.48 పాయింట్లు, నిఫ్టీ 225.90 పాయింట్ల మేరకు లాభపడింది.

# మెగా అభిమానులకు భారీ గుడ్ న్యూస్.. విజయదశమి నాడు 'పెద్ది' నుంచి బిగ్ అప్డేట్!



సినిమా: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ , బుచ్చిబాబు సనా కాంబోలో రాబోతున్న లేటెస్ట్ మూవీ 'పెద్ది'(%జూవ౹సుఅ%). స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వ్రిద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. ఇందులో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. జగపతి బాబు, దివ్యేందు శర్మ , శివ రాజ్ కుమార్ వంటి స్టార్స్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా కోసం మెగా అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఇందులోంచి వచ్చిన అప్డేట్స్ అన్ని భారీ అంచనాలను పెంచేశాయి.

ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఇక షూటింగ్ త్వరగా కంప్లీట్ చేసేందుకు మూవీ మేకర్స్ పక్కా ప్రణాళికతో పలు ప్రాంతాల్లో షూట్ చేస్తున్నారు. దీంతో అప్డేట్స్ ఎప్పుడెప్పుడు వస్తాయా అని అంతా వెయిట్ చేస్తున్నారు. ఈ క్రమంలో.. తాజాగా, 'పెద్ది' చిత్రానికి సంబంధించిన ఓ పోస్ట్ నెట్టింట చక్కర్లు కొడుతూ మెగా అభిమానులను సంతోషానికి గురి చేస్తోంది. అక్టోబర్ 2న విజయదశమి కానుకగా 'పెద్ది' ఫస్ట్ సింగిల్ విడుదల కాబోతున్నట్లు టాక్. దీంతో ఈ విషయం తెలుసుకున్న అభిమానులు సూపర్ ఎక్సైటెడ్.. మాకు కావాల్సింది కూడా అదేనంటూ ఎగిరి గంతేస్తున్నారు.

# ఆయనతో నటించడానికి భయంగా ఉంది.. ఆ పాత్రకు నన్ను ఎంపిక చేయడం అదృష్టంగా భావిస్తున్నా: ప్రీతి అస్రాని





సినిమా: టాలీవుడ్ యంగ్ హీరోయిన్ ప్రీతి అస్రాని 'ఊ కొడతారా ఉలిక్కి పడతారా' చిత్రంతో వచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 'మళ్లీరావా'తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం వరుస చిత్రాల్లో నటిస్తూ ఫుల్ ఫామ్‌లో ఉంది.

త్వరలో ప్రీతి అస్రాని 'కిస్' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అలాగే ఈ అమ్మడు నటిస్తున్న చిత్రాల్లో 'కిల్లర్'ం ఒకటి. ఇందులో మల్టీ టాలెంటెడ్ నటుడు ఎస్.జె సూర్య హీరోగా నటిస్తుండగా.. ప్రీతి ఆయనతో రొమాన్స్ చేయనుంది. సూర్య హీరోగానే కాకుండా 'కిల్లర్'ను తెరకెక్కిస్తుండటంతో పాటు కథ స్క్రీన్ ప్లే డైలాగ్స్ కూడా సమకూరుస్తుండటం విశేషం.

ఈ సినిమాను గోకులం మూవీస్‌తో కలిసి సూర్య సొంత నిర్మాణ సంస్థ ఏంజెల్ స్టూడియోస్ బ్యానర్స్‌పై గోకులం గోపాలన్ నిర్మిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి వరుస అప్డేట్స్ విడుదల అవుతూ మంచి రెస్పాన్స్‌ను దక్కించుకుంటున్నాయి.


ఈక్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రీతి అస్రాని షాకింగ్ కామెంట్స్ చేసింది. .'Kille 'r లో నేను చాలా భిన్నమైన పాత్రను పోషించాను. అలాంటి పాత్రను ఇప్పటి వరకు చూసిండరు. నేను ఇన్నాళ్లు చేసిన సినిమాలన్నింటిలో ఇదే బెస్ట్ క్యారెక్టర్. ఈ చిత్రం మీ ఊహలకు మించి ఉంటుంది. నా పాత్ర చాలా బాగుంటుంది. సూర్య సర్ శక్తి %�డ% అతని అభిరుచి కొత్త స్థాయికి చేరుకుంది. అతనితో స్క్రీన్ పంచుకోవడానికి కొంచెం భయంగా ఉంది.

'కిల్లర్' కోసం మొదట సూర్య సర్ 80 మందిని ఆడిషన్ చేశారు. అందులో నన్ను ఎంపిక చేసుకున్నందుకు నేను అదృష్టంగా భావిస్తున్నాను. త్వరలోనే మా సినిమా మీ ముందుకు రాబోతుంది" అని చెప్పుకొచ్చింది.



# ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్.. ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే?

మామూలుగా హీరోలకు రెమ్యూనరేషన్ గా రూ.5, రూ.10కోట్ల నుంచి మొదలు రూ.200 కోట్ల వరకు ఉంటుంది. అయితే మన ఇండియన్ సినీ సెలబ్రిటీలలో ప్రత్యేకించి హీరోయిన్లకు రూ. 12 లేదా రూ.15 కోట్లకు మించి రెమ్యూనరేషన్ ఇవ్వరు. అయితే హాలీవుడ్ లో మాత్రం ప్రియాంక చోప్రా లాంటి హీరోయిన్స్ రూ.45 నుండి రూ.50 కోట్ల వరకు రెమ్యూనరేషన్ తీసుకుంటున్నారు.. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే నటికి మాత్రం ఏకంగా రూ.530 కోట్ల రెమ్యూనరేషన్ ఇవ్వబోతున్నారట.. 530 కోట్ల రెమ్యూనరేషన్ అంటే అంతా తూచ్.. అంతా రూమరే అని కొంతమంది ఈ వార్తలను కొట్టి పారేస్తూ ఉంటారు. కానీ బాలీవుడ్ మీడియాలో మాత్రం ఈ వార్త తెగ వైరల్ అవుతోంది. ఒక నటికి 530 కోట్ల ఆఫర్ ఇచ్చారని అంతర్జాతీయ మీడియా తెలుపుతోంది. మరి ఆ నటి ఎవరు..? రూ.530 కోట్ల రెమ్యూనరేషన్ ఇవ్వడానికి ఆమెలో ఉన్న స్పెషాలిటీ ఏంటి ? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. బాలీవుడ్ ఇండస్ట్రీలోని ఓ నిర్మాత రూ.530 కోట్ల రెమ్యూనరేషన్ ని ఆఫర్ చేసింది ఎవరికో కాదు హాలీవుడ్ నటి సిడ్నీ స్వీనికి.. ఇక విషయం ఏమిటంటే.. బాలీవుడ్ ఇండస్ట్రీలో భారీ బడ్జెట్ తో ఓ సినిమా తెరకెక్కబోతుందట. అయితే ఆ సినిమా కోసం హీరోయిన్ గా హాలీవుడ్ స్టార్ హీరోయిన్ అయినటువంటి సిడ్నీ స్వీనినితీసుకోబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక సిడ్నీ స్వీని ఈ సినిమాలో నటించడం కోసం భారీ రెమ్యూనరేషన్ ని ఆఫర్ చేశారట. ఏకంగా 45 మిలియన్ పౌండ్లు అంటే 530 కోట్ల ఒప్పందం కుదుర్చుకున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ఒప్పందంలో 35 మిలియన్ పౌండ్లు అంటే 415 కోట్ల రెమ్యూనరేషన్ తో పాటు 10 మిలియన్ పౌండ్లు అంటే 115 కోట్ల స్పాన్సర్షిప్ ఒప్పందాలు ఉన్నట్టు తెలుస్తోంది.. అయితే అంత భారీ ఎత్తున రెమ్యూనరేషన్ ఇచ్చి హాలీవుడ్ నటి సిడ్నీ స్వీనిని తీసుకోవడానికి కారణం ఏంటంటే.. సిడ్నీ స్వీని ఆ సినిమాలో నటిస్తే ఆమె పాపులారిటీ కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో సినిమాకి మంచి హైప్ ఉంటుంది అనే ఉద్దేశంతోనే నిర్మాతలు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.. ఇక బాలీవుడ్ నిర్మాత తీయబోయే ఆ స్టోరీలో సిడ్నీ స్వీని ఒక యువ అమెరికన్ నటి పాత్రలో నటిస్తుందని తెలుస్తోంది. అలాగే సిడ్నీ స్వీని ఓ భారతీయ సెలబ్రిటీతో ఈ సినిమాలో ప్రేమలో పడటాన్ని చూపిస్తారట. అలాగే ఈ మూవీ వచ్చే ఏడాది అనగా 2026 ప్రారంభంలో ప్యారిస్, న్యూయార్క్,లండన్, దుబాయ్ వంటి అనేక ప్రదేశాలలో షూటింగ్ చేయబోతున్నట్టు సమాచారం.. అయితే సిడ్నీ స్వీనికి అన్ని కోట్ల రెమ్యూనరేషన్ ఇస్తామని ముందుకు వస్తే మొదట ఆమె నమ్మలేదట.. కానీ ఈ ప్రాజెక్టు చాలా ఆసక్తికరంగా ఉండడంతో తన రేంజ్ మరింత పెరుగుతుంది అనే ఉద్దేశంతో బాలీవుడ్ మూవీ లో నటించడానికి ఒప్పుకున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి.. ఇక ఈ సినిమాలో సిడ్నీ స్వీని నటిస్తే ఆ సినిమా రేంజ్ అంతర్జాతీయంగా హైప్ తెచ్చుకుంటుంది అనడంలో అతిశయోక్తి లేదు.అయితే ఈ సినిమాకి సంబంధించి అధికారిక ప్రకటన ఎక్కడ కూడా బయట పడకపోయినప్పటికీ ఈ వార్త మాత్రం బాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేస్తోంది.. ఇక హాలీవుడ్ నటి స్విడ్నీ స్వీనీ గురించి చూస్తే.. సిడ్నీ డ్రామా యుఫోరియా అలాగే బ్లాక్ కామెడీ ది వైట్ లోటస్ లోని టీవీ పాత్రల ద్వారా ఫేమస్ అయ్యింది..



# హై కోర్ట్ వైపు చూస్తున్న కన్నడ సినిమా..!

దేశ వ్యాప్తంగా సినిమా టిక్కెట్ ధరలు భారీగా పెరిగాయి. సింగిల్ స్క్రీన్, మల్టీప్లెక్స్ అన్ని చోట్ల టికెట్ల రేట్లు గత పదేళ్లలో భారీగా పెరిగిన విషయం తెల్సిందే. సినిమా ఇండస్ట్రీలో వచ్చిన మార్పులు, థియేటర్ల మెయింటెన్స్, ఇతర విషయాల కారణంగా టికెట్ల రేట్లు భారీగా పెంచడం జరిగింది. అంతగా పెంచినా సినిమా నిర్మాతలు తమకు నష్టాలు వస్తున్నాయని, టికెట్ల రేట్లు ఇంకా పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంకా పెంచితే ప్రేక్షకులు థియేటర్లకు వచ్చే పరిస్థితి ఉండదు. అందుకే పెద్ద హీరోల సినిమాలు విడుదల సమయంలో వారం లేదా రెండు వారాలు ఒక మోస్తరు వరకు టికెట్ల రేట్లను పెంచుకునే అవకాశంను చాలా రాష్ట్రాలు కల్పిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో చాలా కాలంగా ఈ పద్దతి ఉన్న విషయం తెల్సిందే. ఆ మధ్య తెలంగాణలో టికెట్ల రేట్ల పెంపుకు నో చెప్పినా ఆ తర్వాత ఓకే అన్నారు.



కర్ణాటకలో టికెట్ రేట్లు రూ.200

సినిమా ఇండస్ట్రీ తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది అంటూ ఆందోళన వ్యక్తం అవుతున్న ఈ సమయంలో కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అక్కడి స్టార్ హీరోలపై, పెద్ద సినిమాలను నిర్మిస్తున్న నిర్మాతలపై తీవ్రమైన ప్రభావం ను పడేసింది. కర్ణాటక ప్రభుత్వం ఈ ఏడాది ఆరంభంలో సినిమా థియేటర్లలో టికెట్ల రేట్ల విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తూ చట్టం తీసుకు వచ్చింది. కర్ణాటక ప్రభుత్వం సినిమా టికెట్ ధరను రూ.200లకు పరిమితం చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఎంత పెద్ద సినిమా అయినా, ఎంత చిన్న సినిమా అయినా ఆ రేటులోనే టికెట్లు అమ్మాలి. అలా కాని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని, చట్ట పరమైన చర్యలకు పాల్పడాల్సి ఉంటుంది అంటూ రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకు వచ్చిన విషయం తెలిసిందే.


కర్ణాటక హై కోర్ట్ తీర్పు రిజర్వ్

ప్రభుత్వం తీసుకు వచ్చిన చట్టంపై ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేశారు. కానీ ఫిల్మ్ మేకర్స్ మాత్రం తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేస్తున్నారు. ఇదెక్కడి విడ్డూరం బాబోయ్ అంటూ తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు. ఇదే సమయంలో నిర్మాతలు, థియేటర్ల ఓనర్స్ అసోషియేషన్, ఎగ్జిబ్యూటర్స్ కోర్టును ఆశ్రయించారు. కర్ణాటక హై కోర్ట్ లో సుదీర్ఘ వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరపున టికెట్ల రేట్ల పెంపును సమర్ధించుకుంటూ, ప్రజా ప్రయోజనార్ధం అంటూ చట్టంను సమర్ధించారు. కానీ నిర్మాతలు మాత్రం తమ సినిమాల పరిస్థితిని వివరిస్తూ వాదనలు వినిపించే ప్రయత్నం చేశారు. టికెట్ల రేట్ల ను తగ్గించడం, పెంపుకు అనుమతి ఇవ్వకపోవడం వల్ల చాలా నష్టం కలుగుతుందని, ఇతర రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులను చూపిస్తూ నిర్మాతల తరపు లాయర్ వాదనలు వినిపించారట.

కాంతార 1, టాక్సిక్ సినిమాలపై ప్రభావం

సుదీర్ఘ వాదనల తర్వాత కర్ణాటక హైకోర్ట్ తన తీర్పును రిజర్వ్ చేసింది. వచ్చే వాయిదాలో తీర్పును వెలువరించే అవకాశాలు ఉన్నాయి. ఖచ్చితంగా ఆ తీర్పులో ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా, సినిమా ఇండస్ట్రీకి అనుకూలంగా టికెట్ల రేట్లు పెంపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే విధంగా తీర్పు ఉండవచ్చు అంటున్నారు. ప్రస్తుతం కన్నడ సినిమా రంగానికి చెందిన ప్రముఖ నిర్మాతలు, పెద్ద హీరోలు అంతా కర్ణాటక హై కోర్ట్ వైపు చూస్తున్నారు. తీర్పు పాజిటివ్‌గా వస్తేనే విడుదల చేయాలని కొన్ని సినిమాలను వాయిదా వేస్తూ వస్తున్నారు.

# మూడు నెలలిస్తే ప్రభాస్ తో ముగింపే!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'ఫౌజీ', 'రాజాసాబ్' చిత్రాల షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రెండు సినిమాలకు ఏక కాలంలో డేట్లు కేటాయించి ముగిస్తున్నాడు. 'రాజాసాబ్' మరో నెల రోజుల్లో చిత్రీకరణ పూర్తి కానుంది. అటుపై ఆ సినిమాకు సంబంధించి ప్రభాస్ పెద్దగా స్ట్రెయిన్ అవ్వాల్సిన పనిలేదు. అనంతరం 'స్పిరిట్' కూడా మొదలు పెట్టాలని ప్లాన్ చేసుకుంటున్నాడు. ఇప్పటికే డేట్లు కూడా కేటాయించారు. ఇది మొదలయ్యే లోపు %-%ఫౌజీ%-% షూటింగ్ కూడా ఓ కొలిక్కి వస్తుంది. అనంతరం %-%కల్కి 2898%-% కూడా మొదలు పెట్టాలని డార్లింగ్ ప్లాన్ చేసుకుంటున్నాడు.

యంగ్ డైరెక్టర్ సిద్దంగా:

మరి యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మకి ప్రభాస్ ఇచ్చిన మాట సంగతేంటి? అంటే %-%స్పిరిట్%--%కల్కి%-% మధ్యలో ప్రశాంత్ వర్మ దూరేలా కనిపిస్తున్నాడు. ఈప్రాజెక్ట్ ను కన్నడ నిర్మాణ సంస్థ హెూంబలే ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మించడానికి రెడీ అవుతుంది. దీనిలో భాగంగా ఇప్పటికే ప్రశాంత్ వర్మ ప్రీ విజువలైజేషన్ పనులు పూర్తి చేసాడు. సినిమాలో వచ్చే ప్రతీ షాట్ ని డిజైన్ చేసి రెడీగా పెట్టుకున్నాడు. ప్రభాస్ ఎప్పుడు వస్తే అప్పుడు పట్టాలెక్కిం చాలని ఎదురు చూస్తున్నాడు. షూటింగ్ కి సంబంధించి ప్రభాస్ నుంచి కూడా ఎక్కువగా డేట్లు అవసరం లేనట్లే కనిపిస్తుంది.

అదే జరిగితే ఒప్పందం రద్దు:

కేవలం మూడు నెలలు ఇస్తే షూట్ పూర్తి చేసే ప్రణాళిక తన వద్ద సిద్దంగా ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో - స్పిరిట్ - తో పాటు తన సినిమాను కూడా పట్టాలెక్కించాలనే ప్రపోజల్ ని డార్లింగ్ వద్దకు తీసుకెళ్లినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. ప్రభాస్ ఒకే చేస్తే గనుక వచ్చే ఏడాదే మొదలు పెట్టే అవకాశం ఉంటుంది. కానీ అందుకు ఛాన్సెస్ చాలా తక్కువగానే ఉన్నాయి. ఎందుకంటే %-%స్పిరిట్%-% మొదలైన నాటి నుంచి మరో సినిమా షూటింగ్ చేయకూడదు అన్నది సందీప్ రెడ్డి వంగా కండీషన్. ఆ ప్రకారమే ఇద్దరి మధ్య ఒప్పందం జరిగింది.

రాజీపడే టైపు కాదు:

మళ్లీ ఇప్పుడా బాండ్ ని ప్రభాస్ బ్రేక్ చేస్తే కథ మరోలా ఉంటుంది. సందీప్ రెడ్డి ఎంత మాత్రం రాజీ పడే టైపు కాదు. అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాలతోనే తానేంటో పాన్ ఇండియాకి చూపించాడు. స్టార్ హీరోలే అతడితో సినిమాలు చేయడానికి క్యూలో ఉన్నారు. స్పిరిట్ స్టోరీ సహా అన్ని పనులు పూర్తి చేసుకుని ప్రభాస్ కోసమే కొన్ని నెలలుగా ఎదురు చూస్తున్నాడు. మధ్యలో మరో సినిమా చేసే అవకాశం ఉన్నా? డిస్టర్బ్ కాకుడదని ఇంకొన్ని నెలలైనా ఎదురు చూసేలా ఉన్నాడు. అలాంటి డైరెక్టర్ మధ్యలోకి ప్రశాంత్ వర్మ వస్తానంటే? ఊరుకుంటాడా!